నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 29-9-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:50 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

వ్యధలను తొలగించు సరణి
కథలను వినిపించెడి పరికరముల నిడుచున్
సుధలను బధిరుల కొసగుచు
బధిర దినోత్సవమును జరుపగ వలె ధరణిన్

(సెప్టెంబర్ 29 ప్రపంచ బధిర దినోత్సవం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

గతి తప్పే రాష్ట్రాల్లో
గవర్నర్ల వ్యవస్థ
ప్రతిపక్ష ప్రభుత్వాల
పరిపాలనకవస్థ
ఇంద్రానికి పనిముట్టుగా
కొనసాగే వారి తీరు
ప్రజాస్వామ్య హననానికి
పెట్టే నిప్పు నేడు జోరు

-వేల్పుల నారాయణ
9440433475

కుటుంబ డిజిట్ కార్డులో.. మహిళే యజమాని - రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 28 :కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు (ఎఫ్‌డీసీ) సంబంధించి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈ నెల 25వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను అధికారులు వివరించారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పరిహరించాలన్నారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి అనవసర సమాచారం సేకరించాల్సిన పని లేదన్నారు.

ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో పైలెట్‌గా రెండు ప్రాంతాల్లో? ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమాచార సేకరణ, వాటిల్లో ఏం ఏం పొందుపర్చాలి, అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు అందులో జత చేయాల్సిన, తొలగించాల్సిన అంశాలను సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. అనంతరం రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో రెండు ప్రాంతాలు ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని సీఎం సూచించారు.

(పూర్తిగా గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు, పూర్తిగా పట్టణ/నగర ప్రాంతాలు ఉన్న నియోజకవర్గాల్లో రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేస్తారు.) కుటుంబాల నిర్ధరణ, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వివరాలకు సంబంధించి అందుబాటులో ఉన్న డాటా ఆధారంగా అక్టోబరు మూడో తేదీ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి (డోర్ టూ డోర్) పరిశీలన చేయించాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

పైలెట్ ప్రాజెక్టును పకడ్బందీగా చేపట్టాలని, ఇందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి అధికారిని, పట్టణ/నగర ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించాలని, ప్రతి ఉమ్మడి జిల్లాకు ఇటీవల వరదల సమయంలో వేసిన సీనియర్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని రేవంత్ ఆదేశించారు.

క్షేత్ర స్థాయి పరిశీలన సమగ్రంగా కచ్చితత్వంతో చేపట్టాలని, ఎటువంటి లోపాలకు తావులేకుండా చూడాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు

. సమీక్షలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు అజిత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, షానవాజ్ ఖాసీం, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మూసీ బాధితులు దాడి చేస్తారేమో అనే భయంలో గాంధీ భవన్ వద్ద భద్రత పెంపు

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : మూసీ నది పరివాహక ప్రాంతంలోని ఇండ్లను కూల్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. పలు ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి, రివర్ బెడ్ మార్కింగ్ కూడా వేశారు. దీంతో బాధిత ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. మూసీ బాధితులంతా కూల్చివేతలను నిరసిస్తూ గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గాంధీ భవన్‌తో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. మూసీ బాధితులు దాడి చేస్తారేమో అనే భయంలో గాంధీ భవన్ వద్ద భద్రత పెంచారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇండ్లు, వ్యాపార సంస్థలు కోల్పోయిన వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్దాక్షిణ్యంగా రోడ్డుపై పడేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌కు బాధితులు శాపనార్థాలు పెడుతున్నారు.

ముంబై మహానగరానికి ఉగ్ర ముప్పు..

-హెచ్చరించిన కేంద్ర నిఘా వర్గాలు.. పోలీసులు హై అలర్ట్

ముంబై సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశ ఆర్థిక రాజధాని ముంబై లో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ముంబై మహానగరానికి ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్టు కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో అప్రమత్తమైన నగర పోలీసులు ముంబై వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాలతోపాటు మతపరమైన ప్రాంతాల్లో సైతం పోలీసులు భారీగా మోహరించారు. ఆయా ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్ సైతం నిర్వహించాలని ఆదేశించినట్లు నగర పోలీస్ ఉన్నతాధికారి ఒకరు శనివారం వెల్లడించారు. నగరంలోని డీసీపీలు (డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్) కూడా తమ తమ జోన్లలో భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే ముందు జాగ్రత్త చర్యగా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. అయితే, పండుగల సీజన్ నేపథ్యంలో నగరంలో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 10 రోజులపాటు గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న ముంబై వాసులు ఇప్పుడు దుర్గాపూజ, దసరా, దీపావళి పండగలు సిద్ధమవుతున్నట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా నవంబర్‌లో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగే అవకాశ ఉన్నందున నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసు ఉన్నతాధికారి వెల్లడించారు.

వరదల నుంచి జంట నగరాలను రక్షించేందుకే మూసి ప్రక్షాళన - దాన కిశోర్, రంగనాథ్

హైదరాబాద్, సెప్టెంబర్ 28 :వరదల వల్ల జంట నగరాల ప్రజలు నష్టపోకుండా ఉండేందుకే మూసీ ప్రక్షాళన చేపట్టామని, ఈ క్రమంలో ఆ ప్రాంతం నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, నిర్వాసితుల తరలింపు, బాధితుల ఆందోళన తదితర అంశాలపై నేడు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి దాన కిషోర్ మీడియాతో మాట్లాడారు.

''గతంలో మూసీకి వరదలు భారీగా వచ్చేవి, అప్పట్లోనూ నిర్వాసితులను తరలించారు. గతంలో మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సూచనలు చేశారు. ఇటీవల ఖైరతాబాద్‌లో 20 నిమిషాల్లో 9 సె.మీ కుపైగా వర్షపాతం నమోదైంది. చిన్న వర్షాలకే హైదరాబాద్ ముంపునకు గురవుతోంది. నగరంలో ప్రస్తుతం కోటి జనాభా ఉంది. మూసీ పరివాహక ప్రాంతం మురికికూపంలా మారింది.. దాన్ని మార్చాలి. మూసీకి వరదలు వస్తే ఇబ్బందులు పడేది ప్రజలే. కుచించుకుపోయిన మూసీని విస్తరించడమే మా లక్ష్యం. మూసీ సుందరీకరణ ద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మూసీ పరిధిలోని ఎమ్మెల్యేలను తీసుకొని క్షేత్ర పర్యటనకు వెళ్తాం అని చెప్పారు.

55 కి.మీ పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లు నిర్మిస్తాం

2030 కల్లా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లకు చేరుతుంది. మూసీలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2026 జూన్ లోపు మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలని సీఎం ఆదేశించారు. నదిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు రూ.3,800 కోట్లు వ్యయం చేస్తున్నాం. మూసీ రివర్‌ఫ్రంట్ పక్కనే పార్కులు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. 55 కి.మీ పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లు నిర్మిస్తాం. దీంతో నగరంలో ట్రాఫిక్ తగ్గుతుంది.

3 నెలల క్రితం మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అధికారులు 55 కి.మీ మేర డ్రోన్ సర్వే చేసి దాదాపు 10,600 ఇళ్లు, నిర్మాణాలు.. బఫర్ జోన్, రివర్‌బెడ్‌లో ఉన్నాయని గుర్తించారు. ఏదో ఒక రోజు వారిని ఖాళీ చేయించాల్సిందే. నిర్వాసితుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశాం. డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తాం. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల నుంచి 30లక్షల విలువ చేసే ఇళ్లు ఇస్తున్నాం. నిర్వాసితుల్ని ఎవరినీ బలవంతంగా తరలించలేదు. వారితో సామరస్యంగా మాట్లాడే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లకు తరలిస్తున్నాం. హైడ్రా అధికారులు చట్టానికి లోబడే పనిచేస్తున్నారు. మూసీ ఆధునీకీకరణకు ప్రజలందరూ సహకరించాలి" అని విజ్ఞప్తి చేశారు.

చిన్న వర్షానికే సచివాలయం ముందు అంత వరద ఎన్నడూ చూడలేదు. భారీ వర్షపాతం నమోదు అయితే అధికారులు కూడా ఏం చేయలేరు అని దాన కిషోర్ అన్నారు. ప్రజల కోసమే మూసీ అభివృద్ధి అని వెల్లడించారు. కేవలం మూసీని బ్యూటిఫికేషన్ చేయడం కోసమే ఈ చర్యలు తీసుకోవడం లేదు. గతంలోనూ నిర్వాసితులను తరలించారు. గత వరదలతో భారీ ప్రాణ నష్టం జరిగిందని తెలిపారు. గతంలో మూసీ సుందరానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య సూచనలు చేశారని తెలిపారు. మూసీ వరదల వల్ల బాధపడేది ప్రజలే. ప్రజల కోసమే మూసీ అభివృద్ధి అని దాన కిషోర్ తెలిపారు.

కుల్గామ్ జిల్లాలో ఎన్‌కౌంటర్.. ఇద్దరు ఉగ్రవాదులు హతం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : జమ్ముకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కుల్గామ్ జిల్లాలో శనివారం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆదిగామ్ ప్రాంతంలో ఉగ్రవాదులు దాగి ఉన్నారనే సమాచారంతో వెంటనే ఆర్మీ, కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

ఈ క్రమంలోనే ఆర్మీ, పోలీసులను గమనించిన టెర్రరిస్టులు కాల్పులు జరపడం ప్రారంభించారు. దాంతో అలర్ట్ అయిన పోలీసులు, సైన్యం ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు చనిపోయారు. ఈ కాల్పుల్లో నలుగురు జవాన్లు, ఓ పోలీస్ అధికారి గాయపడినట్లు అధికారులు చెప్పారు. గాయపడిన వారిని కుల్గామ్ అదనపు ఎస్పీ ముంతాజ్ అలీ భట్టి, రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన జవాన్లు మోహన్ శర్మ, సోహన్ కుమార్, యోగిందర్, మహ్మద్ ఇస్రాన్‌లుగా గుర్తించారు.

గాయపడ్డ వారిని చికిత్స కోసం శ్రీనగర్‌లోని 92 బేస్ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు చెప్పారు. మరోవైపు భారీ బలగాలు మోహరించి ఉగ్రవాదుల కోసం గాలింపు చేపట్టినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. కాగా ఆర్టికల్ 370 రద్దు తర్వాత పదేళ్లకు జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మూడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. ఇప్పటికే రెండు దశల పోలింగ్ ముగిసింది. అక్టోబర్ 1న మూడో దశ పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడికానున్నాయి.

యాదగిరి గుట్ట దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం

- సీఎం రేవంత్ రెడ్డి అనుమతి

-స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీకి ప్రభుత్వం పనులు అప్పగించింది

-భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధి, విస్తరణ పనుల అనుమతులు

-భూసేకరణకు అనుమతులను మంజూరు చేస్తూ ప్రభుత్వం మరో జీఓ-

ఫలించిన దేవాదయ శాఖామంత్రి కొండా సురేఖ జరిపిన వరుస సమీక్షలు,

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దేందుకు దేవాదయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ జరిపిన వరుస సమీక్షలు, సమావేశాలు సత్ఫలితాలనిచ్చాయి. మంత్రి సురేఖ చొరవతో దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అనుమతినివ్వడంతో, వెంటనే పనులు ప్రారంభించాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బంగారు తాపడం పనుల బాధ్యతను స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించింది. ఈ పనులను బ్రహ్మోత్సవాల నాటికి ముందే 2025 మార్చి లోపే పూర్తి చేయాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. ఈ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకుగాను దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ చైర్ పర్సన్ గా, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ డైరక్టర్ కన్వీనర్ గా, ప్రభుత్వన్యాయసలహాదారు అండ్ ప్రాజెక్ట్స్ సలహాదారు, వైటీడీఏ వైస్ ఛైర్మన్ జి. కిషన్ రావు, యాదగిరి గుట్ట దేవస్థాన కార్యనిర్వహణాధికారి, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ప్రభుత్వం ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ బంగారు తాపడం పనులను పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలివ్వనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం బంగారు తాపడం పనులు, ఈ పనుల పర్యవేక్షణకు సంబంధించి ప్రత్యేక కమిటీ సంబంధించి రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం భూసేకరణకు అనుమతులను మంజూరు చేస్తూ ప్రభుత్వం మరో జీవోను జారీ చేసింది.

హైడ్రా బూచి కాదు.. భద్రతకు భరోసా- రంగనాథ్

హైదరాబాద్, సెప్టెంబర్ 28 : ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని కమిషనర్ రంగనాథ్ అన్నారు. కేవలం అక్రమ కట్టడాలను మాత్రమే కూల్చివేస్తున్నామన్నారు. " విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. ఎన్ కన్వెన్షనన్ను కూల్చివేశాం. కానీ, దానిపక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. అమీన్ ప్పూర్లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతమయ్యాయి. సామాజిక మాధ్యమాల్లో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. హైడ్రాను బూచిగా చూపించి భయపెట్టడం సరికాదు. హైడ్రా అంటే భరోసా" అని అన్నారు.

అలాగే ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని రంగనాథ్ తెలిపారు. "కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమ కట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్ ప్పూర్ లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్పూర్ లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్ ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదు.

ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్ హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదు అని రంగనాథ్ వివరించారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పై ఎఫ్ఐఆర్ నమోదైంది

న్యూ డిల్లీ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రస్తుతం రద్దయిన ఎన్నికల బాండ్ల పథకానికి సంబంధించిన ఫిర్యాదుపై ఇక్కడి కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతరులపై శనివారం ఎఫ్ఐఆర్ నమోదైంది. ప్రత్యేక కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి నిర్మలా సతీరామన్‌తోపాటు, ఇడి అధికారులు, బిజెపికి చెందిన రాష్ట్ర, జాతీయ స్థాయి కార్యవర్గ సభ్యులపై ఎఫ్ఐఆర్‌ని నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. జనాధికార సంఘర్ష పరిషత్(జెఎస్‌పి) సహ అధ్యక్షుడు ఆదర్శ్ ఆర్ అయ్యర్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎన్నికల బాండ్ల ముసుగులో నిందితులు బెదిరించి వసూళ్లకు పాల్పడ్డారని, తద్వారా రూ. 8,000 కోట్ల మేరకు లబ్ధి పొందారని అయ్యర్ తన ఫిర్యాదులో ఆరోపించారు. ఇడి అధికారుల రహస్య మద్దతుతో బిజెపికి చెందిన రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులకు ప్రయోజనం చేకూర్చే విధంగా వేల కోట్ల రూపాయల బలవంతపు వసూళ్లకు నిర్మలా సీతారామన్ పాల్పడ్డారని కూడా అయ్యర్ ఆరోపించారు. వివిధ స్థాయిలలో బిజెపి అధికారులతో కుమ్మక్కై ఎన్నికల బాండ్ల ముసుగులో ఈ బలవంతపు వసూళ్ల కుంభకోణాన్ని సాగించారని ఆయన ఆరోపించారు. కాగా..ఏ ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన సుప్రీంకోర్టు ఈ పథకం రాజ్యాంగంలోని సమాచార హక్కు, వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కుల ఉల్లంఘనగా అభివర్ణించింది. ఇదిలా ఉండగాడమైసూరు పట్టణాభివృద్ధి సంస్థ(ముడా) స్థలాల కేటాయింపు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయినందున తాను రాజీనామా చేయాలంటూ డిమాండు చేస్తున్న బిజెపి నాయకులు ఇప్పుడు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అయిన కారణంగా ఏం చెబుతారని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రశ్నించారు. బిజెపి నాయకుల వాదన ప్రకారం చూస్తే నిర్మలా సీతారామన్ కూడా తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. దీనికి కేంద్ర మంత్రి, జెడిఎస్ నాయకుడు హెచ్‌డి కుమారస్వామి స్పందిస్తూ నిర్మలా సీతారామన్ ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు.ఎన్నికల బాండ్ల నిధులు నిర్మలా సీతారామన్ వ్యక్తిగత ఖాతాలోకి వెళ్లాయా రాజీనామా చేయడానికి అని ఆయన నిలదీశారు. మీలాగ ఆమె అధికార దుర్వినియోగానికి పాల్పడి వ్యక్తిగతంగా ప్రయోజనం పొందారా అని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్న బిజెపి శాసనసభ్యుడు ఆర్ అశోక కూడా సిద్దరామయ్య వ్యాఖ్యలపై స్పందిస్తూ నిర్మలా సీతారామన్‌కు వ్యాఖ్యానించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని అన్నారు. ఎన్నికల బాండ్ల పథకానికి, ముడా కుంభకోణానికి పోలికే లేదని ఆయన చెప్పారు. ఎన్నికల బాండ్ల అంశం ఎప్పుడో ముగిసిపోయిందని, దానిపై సుప్రీం కోర్టు నిర్ణయం కూడా తీసుకుందని అశోకా తెలిపారు. ఎఫ్ఐఆర్ విషయంలో తమ నాయకులు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటారని ఆయన చెప్పారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూమిని ఉపయోగించుకున్న మీకు(సిద్ద రామయ్యకు, నిర్మలా సీతారామన్‌కు(ఎన్నికల బాండ్ల కేసు) పోలికా అని ఆయన ఎద్దేవా చేశారు.

ఆహారంలో చచ్చిన బల్లులు.. చిన్నారులు, విద్యార్థులతో సహా 81 మంది అస్వస్థత

పాట్నా, సెప్టెంబర్ 28 : ఆహారంలో చచ్చిన బల్లులు కనిపించాయి. ఆ ఆహారం తిని చిన్నారులు, విద్యార్థులతో సహా 81 మంది అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కడుపునొప్పి, వికారం, తలనొప్పి వంటి లక్షణాలతో ఆసుపత్రి పాలయ్యారు. బీహార్‌లోని బెట్టియా, నవాడా జిల్లాల్లో ఈ సంఘటనలు జరిగాయి. బెట్టియాలోని ఇంజనీరింగ్ కాలేజీ బాయ్స్ హాస్టల్ మెస్‌లో శుక్రవారం రాత్రి 150 మంది విద్యార్థులు భోజనం చేశారు. ఒక విద్యార్థి ప్లేట్‌లో చచ్చిన బల్లి కనిపించింది. అప్పటికే ఆహారం తిన్న వారిలో 70 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పి, వికారం వంటి లక్షణాలతో బాధపడ్డారు. అనారోగ్యం పాలైన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ నేపథ్యంలో హాస్టల్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యతపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు.కాగా, నవాడా జిల్లా మహులి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కూడా ఇలాంటి సంఘటన జరిగింది. విషాహారం తిని 12 మంది అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్న భోజనంగా చిన్నారుల కోసం వండిన పప్పు అన్నాన్ని 2 నుంచి 5 ఏళ్ల వయసున్న 11 మంది చిన్నారులు, ఒక మహిళ తిన్నారు. ఆ తర్వాత వారు అనారోగ్యం పాలయ్యారు. వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆ ఆహారాన్ని పరిశీలించగా చచ్చిన బల్లి కనిపించిందని, ఫుడ్ పాయిజనింగ్‌కు ఇది కారణమై ఉండవచ్చని అధికారులు తెలిపారు.

అంటార్కిటిక 'డూమ్స్‌డే గ్లేసియర్' కరిగి ప్రళయం రానుందా !

మనిషి దురాశకు పరిమితులు లేవు. స్వలాభం కోసం మనిషి చేయని పని లేదు, తినని గడ్డి లేదు. తను కూర్చున్నా కొమ్మను తానే తవ్వుకుంటున్నాడు ఆధునిక నడవంత్రపు నరుడు. విచక్షణను మరిచి వేలం వెర్రి చేష్టలతో పర్యావరణ పరిరక్షణకు తూట్లు పొడుస్తూ తన కోతిని తానే తవ్వుకుంటున్నాడు నవ్య నరుడు. మానవ అత్యాశకు భూమాత విలవిల్లాడుతున్నది. గాలి, నేల, నీరు కాలుషితం అవుతున్నది. వాతావరణ ప్రతికూల మార్పులతో ధరణిపై ప్రాణుల మనుగడకు ఎసరు పెట్టే దుస్థితులు వస్తున్నాయి. మానవ తప్పిదాలతో వాతావరణంలో ప్రతికూల మార్పులు చోటు చేసుకోవడం, భూతాపం పెరగడం, పర్యావరణం కలుషితం కావడం, హరిత వనాలు మాయమవుతూ ప్లాస్టిక్ గుట్టలు నేలను ఆక్రమించడం లాంటి ప్రమాదకర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. భూతాప దెబ్బకు భూమిపైన పేరుకుపోయిన మంచు కొండలు సహితం కరిగిపోతున్నాయి.

వేగంగా కరుగుతున్న "డూమ్స్‌డే గ్లేసియర్" :

పశ్చిమ అంటార్కిటికాలోని అత్యంత విశాలమైన 'డూమ్స్‌డే లేదా త్వైట్స్ గ్లేసియర్' అంచనాకు విరుద్ధంగా వేగంగా కరుగుతూ సముద్ర మట్టం భారీగా పెరగనుందని తాజా గ్లేసియాలజిస్టులు తెలియజేయడం కలవరపెడుతున్నది. డూమ్స్‌డే గ్లేసియర్ కరగడంతో అమెరికా నుంచి ఇంగ్లాండ్ దాకా, బంగ్లాదేశ్ నుంచి పసిఫిక్ దీవుల దాకా తీర ప్రాంతాలన్నీ నీట మునుగనున్నాయి. ఈ మంచు కొండలు పూర్తిగా కరగడానికి 100 నుంచి 500 ఏండ్లు కూడా పట్టవచ్చని వాదించే శాస్త్రవేత్తలు కూడా ఉన్నారు. ప్రతికూల వాతావరణ మార్పులతో డూమ్స్‌డే మంచు కొండల లోపలి భాగపు జలాలు వేడెక్కడంతో మంచు కొండలు కరుగుతున్నాయని గమనించారు. ఈ మంచు కొండలు పూర్తిగా కరిగితే సముద్ర మట్టం కనీసం 3.3 మీటర్లు లేదా 11 అడుగుల మేరకు పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు. డూమ్స్‌డే గ్లేసియర్లు కరగడానికి మరి కొన్నేళ్లు మాత్రమే పట్టనుందని కూడా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. నేడు అనుభవంలోకి వస్తున్న ప్రతికూల వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రతలు పెరుగుతూ భూగోళ ధ్రువాల వద్ద ఉన్న మంచు కొండలు కరుగుతున్నట్లు గత పరిశోధనలు స్పష్టం చేశాయి. గత శతాబ్దకాలంలో సముద్ర నీటి మట్టం 9 ఇంచులు పెరిగినట్లు నిర్ధారించారు. దాదాపు 3.7 మైళ్ల లోతు కలిగిన గ్లేసియర్ అంచనాలకు మించిన వేగంతో కరగడం వల్ల రానున్న 20 – 50 ఏండ్లలో సముద్ర ప్రళయం జరిగి సకల ప్రాణికోటితో పాటు మానవాళి ఆవాసాలైన ముంబాయి, న్యూయార్క్, షాంఘై లాంటి అనేక తీరప్రాంత నగరాలు సముద్ర జలాలతో మునుగనున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఈ విపరీత పరిస్థితుల్లో లోతట్టు ప్రాంతాల 'మార్షల్', 'తువలు' లాంటి ద్వీపాలు కూడా మునిగి పోవచ్చని పేర్కొనబడింది.

తీర ప్రాంతాల్లో ప్రళయం రానుందా !

ప్రపంచ గ్లేసియర్లలో 4 శాతంగా ఉన్న డూమ్స్‌డే గ్లేసియర్ సాలీనా 50 బిలియన్ టన్నుల మంచు కరుగుతున్నది. నేడు ఈ మంచు కొండలు కరగడంతో తీవ్రమైన పరిణామాలకు తెర లేవనుంది. కార్బన్ ఉద్గారకాలను కట్టడి చేస్తే మంచు కొండలు కరగడం కొంత తగ్గుతుందని అంటున్నారు. ఫ్లోరిడా సైజ్‌లో ఉన్న డూమ్స్‌డే గ్లేసియర్ నేడు అస్థిరంగా, వేగంగా కరుగుతున్నదని తాజా అధ్యయనాల్లో తేలింది. ప్రమాదకర స్థాయిలో సముద్ర మట్టాలు పెరిగితే మానవాళి మనుగడకే పెను ముప్పు రానుందని, అందువల్లనే కాలిఫోర్నియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ మంచు కొండను "డూమ్స్‌డే (ప్రళయకాల) గ్లేసియర్"గా నామకరణం కూడా చేశారు. 2018 నుంచి జరుగుతున్న ప్రయోగాలతో డూమ్స్‌డే మంచు కొండలు గత 30 ఏళ్ల నుంచి వేగంగా కరుగుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటార్కిటికా ప్రాంత మంచు కొండలు కరగకుండా అడ్డుకుంటున్న డూమ్స్‌డే గ్లేసియర్ కూడా కరిగితే మారణహోమం జరిగి మానవాళి భవిష్యత్తు అధోగతి పాలవుతుందని అంటున్నారు.

భూతాపాన్ని అదుపు చేయడానికి ముమ్మర ప్రయత్నాలు జరగాలి. కార్బన్ ఉద్గారాలను పూర్తిగా కట్టడి చేయాలి. శిలాజ ఇంధనాల వాడకానికి మంగళం పాడాలి. పునరుత్పాదక శక్తి వనరులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇప్పటికిప్పుడు శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించినా మంచు కొండలు కరగడం వెంటనే ఆగి పోదని గమనించాలి. దీర్ఘకాలిక ప్రత్యామ్నాయ వనరులకు పట్టం కట్టాలి. సముద్ర మట్టం పెరగకుండా మానవాళి సంకల్ప గోడలు కట్టాలి. అందమైన తీర ప్రాంత ఆవాసాలను కాపాడుకోవడానికి చేతులు కాలకముందే ఆకులు పట్టాలి. దీపం ఉండగానే భూగృహాన్ని సర్దు కొని ప్రశాంత జీవనాలకు పునాదులు వేసుకోవాలి.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

భారత్‌లో అన్ని సీజన్‌లకు తగిన పర్యాటక ప్రదేశాలు

–మన పర్యాటకానికి అత్యంత గొప్ప రాయబారి పీఎం మోదీ
–శాంతి, శ్రేయస్సులకు పర్యాటకం మార్గదర్శి వంటిది
–భారత పండుగలు ప్రపంచవ్యాప్త పర్యాటకులను ఆకర్షిస్తాయి
–భారత డిజిటలైజేషన్ నమూనా లాగే పర్యాటకాన్నీ తీర్చిదిద్దాలి
–ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో ప్రసంగించిన ఉప రాష్ట్రపతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : భారత్ ప్రస్తుతం పర్యాటకంలో ప్రపంచ గమ్యస్థానంగా మారిందని భారత ఉప రాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్ కర్ అన్నారు. "ఆధ్యాత్మికతకు, ఔన్నత్యానికి, 5000 సంవత్సరాల నాగరికతకు ఆలవాలమైన భారత పర్యాటక ప్రదేశాలు ఏడాది పొడవునా అన్ని రుతువుల్లో పర్యాటకులకు మంచి అనుభూతులను పంచుతాయన్నారు." గత దశాబ్ద కాలంలో భారత్‌లో జరిగిన అద్భుత ప్రగతిని ప్రధానంగా ప్రస్తావిస్తూ, ఆర్థిక వృద్ధికి పర్యాటకం చోదక శక్తి వంటిదన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో పర్యాటకం కీలకపాత్ర పోషించనుందని శ్రీ జగదీప్ ధన్ కర్ పేర్కొన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి ప్రారంభోపన్యాసం చేశారు. ప్రపంచంలో శాంతి, ఆర్థిక వృద్ధి, సాంస్కృతిక వినిమయాలను పెంపొందించుటలో పర్యాటక రంగం పాత్ర కీలకమన్నారు. మానవ సంబంధాలను పర్యాటకం బలోపేతం చేస్తుందనీ, ఇది నేటి ప్రపంచానికి అత్యంత అవసరం అని అన్నారు. ''పర్యాటకం ప్రపంచ శాంతికి ఎంతగానో దోహదం చేస్తుంది. ప్రపంచమంతా నేడు శాంతి కోసం తపిస్తోంది. ప్రపంచంలో ఏ ప్రదేశంలో అశాంతి చెలరేగినా అది అందరినీ బాధిస్తుంది. సరఫరా వ్యవస్థలకు, ఆర్థిక అభివృద్ధికి అది విఘాతం కలిగిస్తుంది." అని ఆయన పేర్కొన్నారు.

భారత డిజిటలైజేషన్ విప్లవ విజయాన్ని పర్యాటక రంగం అనుసరించాలని ఉప రాష్ట్రపతి పిలుపునిచ్చారు. "మనం ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ, మన పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తూ, దానిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మన దేశం డిజిటలైజేషన్‌లో సాధించిన విజయం లాగే అందరికీ ఉదాహరణగా నిలిచే ఒక పర్యాటక నమూనాను రూపొందించుకోవచ్చు, దాని వల్ల ఈ మూడు సమస్యలను కూడా పరిష్కరించు కోవచ్చు.'' అని తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు అత్యంత తోడ్పాటునివ్వడం, శ్రామికశక్తిని పెంపొందించడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం వంటి మూడు రంగాలలో పర్యాటక రంగం ప్రభావం చూపుతుందని ఆయన వివరించారు. ''ప్రతీ పర్యాటకుడు ఒక కలతో ఇక్కడకు వస్తారు. తన పర్యటన సాఫీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగాలని కోరుకుంటారు. కాబట్టి మనం మన మానవ వనరులను అందుకు అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేయాలి'' అని ఆయన సూచించారు.

గత పదేళ్ల కాలంలో భారత్ లో చోటు చేసుకున్న మార్పుల గురించి ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, ప్రపంచంలో భారత ప్రతిష్ఠ గణనీయంగా ఎలా మెరుగైందో వివరించారు. ''గత దశాబ్దం క్రితంతో పోలిస్తే ప్రపంచంలో భారత ప్రతిష్ఠ ప్రస్తుతం అత్యంత విభిన్నంగా ఉంది. భారత నాయకత్వ పటిమను ప్రపంచం గుర్తిస్తోంది. ప్రపంచంలో మనలాగా ఏ ఇతర ఆర్థిక వ్యవస్థ అయినా వార్షిక జీడీపీలో 8శాతం వృద్ధి నమోదు చేయగలదని చెప్పగలమా? అలాగే రాబోయే సంవత్సరాల్లోనూ ఈ వృద్ధి కొనసాగుతుందని అంచనాలు చెబుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.

మరుగుదొడ్లు, విద్యుత్, ఇంటర్నెట్, విద్య అలాగే కుళాయి నీరు వంటి మౌలిక అవసరాలను మారుమూల ప్రాంతాలకు సైతం అందించడం ద్వారా 140కోట్ల మంది పౌరులకు సేవలను అందిస్తూ భారత్ ఆర్థికాభివృద్ధి సాగిన తీరును ఆయన వివరించారు. "మారుమూల ప్రాంతాలకు సైతం మరుగుదొడ్లు, విద్యుత్, ఇంటర్నెట్, విద్య, కుళాయి నీరు వంటి మౌలిక వసతులను కల్పిస్తూ 140 కోట్ల జనాభాకు సేవలందించిన విధానాన్ని గమనించాలి" అని ధన్ కర్ పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, ఆర్థికాభివృద్ధిని కొనసాగిస్తున్న జాతీయ నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు.

ప్రపంచ పర్యాటక రంగానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అత్యంత గొప్ప రాయబారిగా అభివర్ణించిన ధన్ కర్ మోదీ నాయకత్వాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. "మన ప్రధాని కేవలం కొద్ది సేపు లక్ష్యద్వీప్‌లో గడిపితే, ప్రపంచం అంతా ఆ ప్రదేశం గురించి తెలుసుకోవడం ప్రారంభించింది,'' అని ఆయన పేర్కొన్నారు. పర్యాటకం, మౌలిక వసతులు, అంతరిక్ష సాంకేతికతలో భారత్ సాధించిన విజయాలు ప్రపంచమంతా మార్మోగుతున్నాయని స్పష్టం చేశారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా, తూర్పు ప్రాంత సాంస్కృతిక కేంద్రం చైర్మన్‌గా తన అనుభవాలను గుర్తు చేసుకున్న ఆయన, "మేఘాలయలో ఒక ప్రదేశానికి వెళితే అక్కడి నీటి స్వచ్ఛతకు మీరు ముగ్ధులవుతారు, పర్యావరణహితమైన ఒక గ్రామాన్ని చూసి మీరు ఆశ్చర్యపోతారు." అని తెలిపారు. ఈ పదేళ్లలో పర్యాటక రంగంలో భారత్ సృష్టించిన అద్భుతాలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని తెలిపారు.

జమ్మూ కాశ్మీర్ పర్యాటక రంగంలో చోటు చేసుకున్న అద్భుతమైన పురోగతి గురించి సైతం ఉపరాష్ట్రపతి తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. "మంత్రి మండలిలో సభ్యునిగా ఉన్న సమయంలో నేను శ్రీనగర్‌ని సందర్శించినప్పుడు, అక్కడి వీధుల్లో డజను మందిని కూడా చూడలేకపోయాను. ఈరోజు, గత సంవత్సర కాలంలోనే రెండు కోట్ల మంది పర్యాటకులు కాశ్మీర్‌ను సందర్శించారు." ఈ గణనీయమైన వృద్ధి, ప్రపంచ పర్యాటక కేంద్రంగా భారత్ ఎదుగుతున్న స్థితికి నిదర్శనమని ఆయన అన్నారు.

భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, ప్రపంచ ఆకర్షణను గురించి ప్రస్తావిస్తూ, "యునెస్కో జాబితాలో స్థానం సంపాదించిన వారసత్వ ప్రదేశాలు 45 మాత్రమే అయినా వాస్తవానికి అలాంటి అద్భుత కట్టడాలు చాలా రెట్లు ఎక్కువగా మన దేశంలో ఉన్నాయి. దుర్గా పూజ, గణేష్ చతుర్థి, దీపావళి వంటి మన పండుగలు అయస్కాంతంలాగా ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి." అని శ్రీ ధన్ కర్ వ్యాఖ్యానించారు. 200 మంది విదేశీ ప్రతినిధులను భారతదేశానికి తీసుకువచ్చిన జీ20 సదస్సు, భారత వంటకాలను, సాంస్కృతిక సంపదను అలాగే మన పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి ప్రదర్శించి, అనేక ప్రశంసలను పొందిందని ఆయన పేర్కొన్నారు.

తన ప్రసంగాన్ని ముగిస్తూ, ప్రపంచ పర్యాటకంలో భారత్ స్థానాన్ని మెరుగుపరచడానికి సమష్టిగా నిబద్ధతతో కృషి చేయాల్సిన అవసరముందని శ్రీ ధన్ కర్ తెలిపారు. "ప్రయాణాన్ని మించిన విద్య లేదు, పర్యాటకం ద్వారా ఏర్పడే బంధాలను మించిన మానవ సంబంధాలు లేవు" అని చెబుతూ, క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకుంటూ వివిధ పర్యాటక రంగాల్లో మంచి ఫలితాలను సాధించడం కోసం ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు.

2047లో జరుపుకొనే వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు ముందే, వ్యూహాత్మక కార్యక్రమాలు, నైపుణ్యం గల వనరులతో పర్యాటక రంగం మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యం వైపు నడిపిస్తుందని ఉపరాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజారపు రామ్మోహన్ నాయుడు, పర్యాటకం, పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి శ్రీ సురేష్ గోపి, పర్యాటక మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీమతి వి. విద్యావతి, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీటీడీ మరో సంచలన నిర్ణయం..

–హిందూయేతరుల కోసం బోర్డుల ఏర్పాటు..వెంటనే ఒకటి మినహా అన్నీ తొలగింపు

అమరావతి సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం టీటీడీ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. వెంటనే దానిని అమలు చేస్తూ తిరుమల లోని ముఖ్య వీధుల్లో బోర్డులను ఏర్పాటు చేశారు. వైసీపీ పాలనలో లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న చంద్రబాబు చేసిన ఆరోపణలతో తిరుమల పవిత్రత దెబ్బతిందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. స్వయాన ముఖ్యమంత్రి ఆరోపణలతో తిరుమలకు కలిగిన అపవిత్రత నుంచి ఆలయానికి, రాష్ట్ర ప్రజలకు మేలు కలుగాలని కోరుతూ పాప ప్రక్షాళన కోసం జగన్ శనివారం తిరుమలలో స్వామివారి దర్శనానికి నిశ్చయిం చారు. అయితే కొందరూ ఇతర మతస్థుడంటూ విమర్శిస్తూ జగన్ తిరుమలకు వస్తే అడ్డుకుంటామని బీజేపీతో పాటు ధార్మిక సంఘాలు హెచ్చరించాయి.తిరుమలకువస్తే డిక్లరేషన్ మీద సంతకం పెట్టాల్సిందే నంటూ డిమాండ్లు రావడంతో స్పందించిన టీటీడీ హిందూయేతరుల కోసం తిరుమలలో ప్రత్యేకంగా బోర్డులను ఏర్పాటు చేసింది. అన్యమతస్తులు పాటించాల్సిన నియమ నిబంధనలు తెలుపుతూ వైకుంఠం కాంప్లెక్స్, ఏటీసీ సర్కిల్, గోకులం గెస్ట్‌హౌస్‌ల వద్ద బోర్డులను నెలకొల్పింది. అయితే ఏర్పాటు చేసిన కొన్ని గంటల్లోనే వైకుంఠం కాంప్లెక్స్ మినహా మిగతా అన్ని చోట్ల వాటిని తొలగించారు.

రేబీస్ వ్యాధి నివారణకు టీకాలను వేయించండి

హన్మకొండ, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి) పెంపుడు కుక్కలను పెంచుతున్న యజమానులు వాటికి ప్రతి సంవత్సరం రేబీస్ వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలను వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ వడ్డేపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో ప్రపంచ రేబీస్ దినోత్సవం పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. పశు వైద్య ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రేబీస్ వ్యాధి అనేది ప్రాణాంతకమైనదని పేర్కొన్నారు. కుక్కకాటు ద్వారా వ్యాపించే ఈ వ్యాధి నివారణకు పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టీకాలను వేయించాలన్నారు. జంతువుల పట్ల కరుణతో ఉండాలని, వాటిని సంరక్షించాలని అన్నారు. జంతు హింసను నివారించాలన్నారు. వీధి కుక్కల వట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీధి కుక్కలు ఉన్నప్పుడు వాటికి దగ్గరగా వెళ్లొద్దని, వీధి కుక్కలపై వస్తువులు విసరొద్దని, వాటిని చూసి పరిగెత్తకూడదన్నారు. వీధి కుక్కల పట్ల జాగ్రత్తలు తీసుకున్నట్లయితే కుక్కకాటు ప్రమాదం నుంచి కాపాడుకోవచ్చునని అన్నారు. ప్రతి పశు వైద్యశాల ముందు ఆస్పత్రిలో లభించే మందుల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలన్నారు. పశు వైద్య కేంద్రాలలో ఏవైన వసతుల కల్పనకు తగిన ప్రతిపాదనలు రూపొందించి పంపించాలన్నారు. వీధి కుక్కల కాటుకు దూరంగా ఉండేలా పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె. వెంకటనారాయణ మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు వ్యాపించే వైరస్ వ్యాధులలో రేబీస్ వ్యాధి ముఖ్యమైనదని అన్నారు. రేబీస్ వ్యాధి నివారణకు టీకాను కనుగొన్న శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ సెప్టెంబర్ 28వ తేదీన మరణించిన రోజును అంతర్జాతీయ రేబీస్ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. రేబీస్ వ్యాధి నివారణకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలపై రూపొందించిన పోస్టర్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి పశు వైద్య కేంద్రంలో టీకాలకు సంబంధించిన వివరాలను, ఆసుపత్రికి సంబంధించిన వివరాలను స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, జంతువుల రోగ నిర్ధారణ ప్రయోగ శాల సహాయ సంచాలకులు నాగమణి, వైద్య సిబ్బందితోపాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయి

–వాటిని ఎవరైనా పాటించాల్సిందే... సీఎం చంద్రబాబు

అమరావతి సెప్టెంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయని, వాటిని ఎవరైనా ఆచారాలను పాటించాల్సిందేనని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల , హిందువులకు పవిత్రమైన పుణ్యక్షేత్రమని, హిందూయేతరులు ఆలయాన్ని సందర్శించినపుడు డిక్లరేషన్ ఇవ్వాలని ఎప్పటి నుంచో ఉందని తెలిపారు. వాటిని ఎవరైనా పాటించాల్సిందేనని వెల్లడించారు. శుక్రవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడారు.తిరుమల పర్యటన అభ్యంతరాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను చంద్రబాబు తప్పుబట్టారు. చాలా మంది డిక్లరేషన్ ఇచ్చి స్వామివారిని గౌరవంగా దర్శించుకు న్నారని అన్నారు. ఇతర మతాలను గౌరవించడం అంటే ఆయా ఆలయాల సంప్రదాయాలను పాటించడమేనని పేర్కొన్నారు. అన్యమతస్థుడైన డిక్లరేషన్ ఎందుకు ఇవ్వవని జగన్‌ను ప్రశ్నించారు. ఇంతకుముందు కూడా జగన్ నియమాలు ఉల్లంఘించి తిరుమల వెళ్లారని ఆరోపించారు.

జగన్‌ను తిరుమలకు వెళ్లవద్దని ఎవరూ చెప్పలేదని, ర్యాలీలు, జనసమీకరణలు చేయవద్దని మాత్రమే చెప్పామని వివరించారు. తిరుమలకు వెళ్లవద్దని ఎవరైనా నోటీసులు ఇచ్చారా? వెల్లడించాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో పోలీసు యాక్ట్ 30 అమల్లో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చంద్రబాబు వెల్లడించారు.నెయ్యి కల్తీ జరగలేదని పదేపదే అబద్ధాలు ఆడుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో టెండర్లలో ఉన్న నియమ నిబంధనలు మార్చి రివర్స్ టెండర్లు పిలవడంలో ఉన్న తిరకాసు ఏమిటని ప్రశ్నించారు.

తనకు ఓటు వేయని ఎస్సీలకు ఏ మంచి చేయవద్దు

–ప్రత్తిపాడు టీడీపీ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సంచలన వ్యాఖ్యలు

గుంటూరు సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తనకు ఓటు వేయని ఎస్సీలకు ఏ మంచి చేయవద్దని ప్రత్తిపాడు టీడీపీ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సంచలన వ్యాఖ్యలు చేశారు. ' ఇది మంచి ప్రభుత్వం ' పేరిట గుంటూరు జిల్లా పెదగొటిపాడులో నిర్వహించిన కార్యక్రమంలో రామాంజనేయులు మాట్లాడుతూ.. తనకు ఓటు వేసిన ఎస్సీలకు మాత్రమే ప్రయోజనాలు కల్పించాలని నాయకులకు సూచించారు. అందరికీ ప్రయోజనాలు అందజేసిన తర్వాత మిగిలితే.. అప్పుడు కూడా తాను ఒప్పుకుంటేనే మిగిలిన వారికి ఇవ్వాలని నాయకులకు బూర్ల రామాంజనేయులు సూచించారు. అలా కాకుండా స్వతహాగా ఇచ్చే ప్రయత్నం చేస్తే అస్సలు ఒప్పుకోనని.. ఇందులో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.గొట్టిపాడులో తనకు ఇతరులు మంచి మెజార్టీనే ఇచ్చారని.. కానీ సొంత సామాజికవర్గంలోనే తనను గుర్తించలేదని రామాంజనేయులు అన్నారు. ఇది సిగ్గుగా ఉందని.. ఇప్పటికైనా కళ్లు తెరవాలని హితవు పలికారు. ఇప్పటివరకు తమ మంచినే చూశారని.. అక్టోబర్ 2 తర్వాత తమ సినలైన పాలన చూస్తారని వ్యాఖ్యానించారు. దీనిపై వైసీపీ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా మండిపడింది. ఇదేనా పారదర్శక పాలన అంటే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని ప్రశ్నించింది.

పేదల ప్రాణాల మీదకు తెచ్చిన హైడ్రా కూల్చివేతలు

–ఆడపిల్లలు ఉన్నారు కనికరించండి..ఓ తల్లి ఆవేదన

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : అమానవీయంగా చేపట్టిన హైడ్రా కూల్చివేతలు పేదల ప్రాణాల మీదకు తెచ్చింది. సమయం, సందర్భం లేకుండా దూసుకొస్తున్న బుల్డోజర్లు వారి జీవితాలను చెల్లా చెదురుచేస్తున్నాయి. పైసా పైసా కూడబెట్టుకొని కట్టుకున్న ఇల్లు కండ్ల ముందే నేలటమట్టం అవుతుంటే పేదోళ్ల కన్నీళ్లు వరదలై పారుతున్నాయి. ఎప్పుడు ఓ బుల్డోజర్ వచ్చి అర్ధరాత్రి తమ ఇంటిపై నిర్దాక్షిణంగా దాడి చేస్తుందేమోనని కంటి మీద కునుకులేకుండా పేదలు క్షణ క్షణం భయం భయంగా జీవిస్తున్నారు.

ఆడపిల్లలు ఉన్నారు కనికరించండి..

ఈ క్రమంలో ఓ తల్లి నా ఇల్లును కూల్చకండి. నాకు పెండ్లి కావాల్సిన ఆడపిల్లలు ముగ్గురు ఉన్నారని అధికారులను వేడుకున్న దృశ్యం పలువురిని కంటతడి పెట్టించింది. మనసున్న ప్రతి ఒక్కరిని కదిలించింది. కాగా, రేవంత్ సర్కార్ పాలన పరాకాష్టకు చేరింది. పొట్టకూటి కోసం కూరగాయలు, పండ్లు అమ్ముకునే వ్యాపారాలను సైతం వదలడం లేదు. వనస్థలిపురం రైతుబజార్‌లో చిరువ్యాపారుల తోపుడు బండ్లను జేసీబీలతో చెల్లాచెదురుచేసి తొక్కించారు.

ఈ ఘటన బుధవారం జరగగా ఆ రోజు రాత్రి నుంచి బాధితులు అక్కడే ధర్నాకు దిగారు. వర్షంలో తడుస్తూ రాత్రంతా అక్కడే ఉండి నిరసన వ్యక్తం చేశారు. గురువారం కూడా వారి ధర్నా కొనసాగింది. మా పొట్ట కొట్టిన సర్కార్ బాగుపడదు' అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం చిరువ్యాపారులకు తోపుడు బండ్ల గుర్తింపు కార్డులను ఇచ్చింది. ఆ గుర్తింపు కార్డులతో లోన్లు కూడా తెచ్చుకున్నారు.

కూరగాయలు అమ్ముతూ కుటుంబానికి పెద్ద దిక్కయ్యారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఆ చిరువ్యాపారుల జీవనాధారం తోపుడు బండ్లను తొలిగించారు. సుమారు 150 తోపుడు బండ్లను తొలిగించారు. ఇలా హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లపై దాడులకు పాల్పడటంపై పౌర సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం మానవీయంగా ఆలోచించి ముందుకెళ్లాలని పులువురు సూచిస్తున్నారు

ఒక్కరిది ఒక్కో కన్నీటి కథ..

పక్షవాతంతో మంచాన పడిన ఇంటి పెద్ద , రేపోమాపో ప్రసవానికి సిద్ధంగా ఉన్న నిండు గర్భిణి కన్నీటి శోకం ఇంకో వైపు, సామాన్లు అయినా తీసుకునే సమయం ఇవ్వండనే అభాగ్యుల ఆర్తనాదాలు సరేసరి.. నాకు పెళ్లి చేయాల్సిన ముగ్గురు ఆడ బిడ్డలు ఉన్నారు.. నా ఇంటి మీదకు రాకండి, అంటూ కన్నీళ్లు పెట్టుకున్న ఓ తల్లి ఆవేదన మరోవైపు ఇలా ఒక్కరిది ఒక్కో కన్నీటి కథ. ఎవరికి పట్టని వ్యథ. ఇది మూసీ పరివాహక ప్రాంత ప్రజల దీనస్థితి. తాజాగా హైదరాబాద్ చైతన్యపురిలో మూసీ సర్వేలో భాగంగా అధికారులు సర్వే చేసేందుకు వెళ్లగా ఇలాంటి వ్యథభరితమైన దృశ్యాలు కంటపడ్డాయి.

తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన రూల్ అందరికీ వర్తిస్తుంది: షర్మిల

విజయవాడ, సెప్టెంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల పర్యటన, డిక్లరేషన్ అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై ఏపీసీసీ చీఫ్ షర్మిల స్పందించారు. తిరుమలలో జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉందా అని షర్మిలను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన రూల

వాతావరణ రంగ పరిశోధనల కోసం ప్రత్యేకంగా నిర్మించిన 'హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ (హెచ్.పి.సి.)' వ్యవస్థను ప్రారంభించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : భూవిజ్ఞాన మంత్రిత్వశాఖకు చెందిన అత్యాధునిక వాతావరణ రంగ పరిశోధనల 'హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ (హెచ్.పి.సి.)' వ్యవస్థలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు.

850 కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మితమైన ఈ భారీ ప్రాజెక్ట్, పెను ప్రకృతి విపత్తుల గురించి కచ్చితమైన అంచనాలను అందించే గణన సామర్థ్యాన్ని భారత్ కు సమకూర్చింది. పుణేలోని ఉష్ణమండల వాతావరణ అధ్యయన సంస్థ (ఐఐటిఎం), నోయిడాలోని జాతీయ మధ్యమ స్థాయి వాతావరణ అంచనా సంస్థ (ఎన్సిఎంఆర్డబ్ల్యూఎఫ్) ల్లో ఈ ఉన్నతస్థాయి హెచ్.పి.సి. వ్యవస్థలను నెలకొల్పారు.

పుణే 'ఐఐటిఎం' వ్యవస్థ 11.77 పెటా ఫ్లాప్స్ వేగాన్నీ, 33 పెటా బైట్ల స్టోరేజీ సామర్థ్యాన్ని కలిగి ఉండగా, 'ఎన్సిఎంఆర్డబ్ల్యూఎఫ్' 8.24 పెటా ఫ్లాప్స్ వేగాన్నీ, 24 పెటా బైట్ల స్టోరేజీ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇవేకాక, కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ అప్లికేషన్లతో కూడిన, 1.9 పెటా ఫ్లాప్స్ వేగం గల ప్రత్యేక వ్యవస్థను కూడా ఇక్కడ స్థాపించారు. ఈ సామర్థ్య జోడింపుతో, భూవిజ్ఞాన శాస్త్ర విభాగపు గణన సామర్థ్యం 6.8 పెటా ఫ్లాప్స్ వేగం నుంచి 22 పెటా ఫ్లాప్స్ వేగానికి ఇనుమడించింది.

సంప్రదాయాన్ని అనుసరించి ఈ వ్యవస్థలకు సూర్య సంబంధిత పేర్లను పెట్టారు. గత వ్యవస్థలకు ఆదిత్య, భాస్కర, ప్రత్యూష, మిహిర్ వంటి పేర్లనివ్వగా, కొత్త హెచ్.పి.సి. వ్యవస్థలకు 'అర్క', 'అరుణిక' అనే పేర్లు సముచితమని భావించారు. నూతన వ్యవస్థలకు భూమి ప్రాథమిక శక్తిప్రదాత సూర్యుడిని తలపించే పేర్లను పెట్టడం మంత్రిత్వశాఖలో ఆనవాయితీగా వస్తోంది.

నూతన గణన వ్యవస్థల వల్ల, కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయి వాతావరణ అంచనా వ్యవస్థలను రూపొందించడం సాధ్యపడుతుంది. తద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలను అందించే వీలు కలుగుతుంది.

కొత్త హెచ్.పి.సి. వ్యవస్థలు వల్ల ఒనగూడిన మెరుగైన గణన సామర్థ్యం వల్ల ప్రస్తుతం లభ్యమవుతున్న డేటాను మరింత సమర్థవంతంగా అవగతం చేసుకుని, ప్రపంచ వాతావరణం గురించి వేసే అంచనాలను, నాణ్యతతో అందించే వీలు కలుగుతుంది. దేశంలోని ప్రాంతాలకు కిలోమీటర్, లేదా అంతకన్నా సూక్ష్మస్థాయిగల సమాచారాన్ని స్థానిక నమూనాలు అందించగలుగుతాయి. తుఫాన్లు, భారీ వర్షాలు, ఉరుములతో కూడిన గాలివానలు, వడగళ్ళ వానలు, తీవ్రమైన ఎండలు, కరువు వంటి ప్రకృతి విపత్తుల గురించి కచ్చితమైన ముందస్తు సమాచారాన్ని ఈ అత్యాధునిక వ్యవస్థలు అందించగలవు.

హెచ్.పి.సి. వ్యవస్థలు అందించే అత్యాధునిక సాంకేతికత సహాయంతో, కచ్చితమైన, విశ్వసనీయ వాతావరణ అంచనాలను అందించాలని భూవిజ్ఞాన మంత్రిత్వశాఖ భావిస్తోంది. దాంతో, వాతావరణ మార్పులు, తీవ్రమైన ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధత పెరగగలదని మంత్రిత్వశాఖ భావిస్తోంది.

మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమలకు రాకుండా ఆపే ప్రయత్నం చేయలేదు

- హోం మంత్రి వంగలపూడి అనిత

అమరావతి సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్):మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమలకు రాకుండా ఆపే ప్రయత్నం చేయలేదని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. తిరుమలకు రావద్దని జగన్‌కు నోటీసులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జగన్ ఇటీవల చాలా జిల్లాల్లో పర్యటించారని.. ఎక్కడా ఆయన్ను అడ్డుకోలేదని గుర్తుచేశారు. జగన్‌కు తిరుమల వెళ్లే ఇష్టం లేకే పర్యటన రద్దు చేసుకున్నారని ఆరోపించారు. టాపిక్ డైవర్ట్ చేయడానికి నోటీసుల గురించి మాట్లాడారని అన్నారు. జగన్‌ను ఆపే ప్రయత్నం తామేం చేయలేదని అన్నారు. జగన్ ఎప్పుడైనా తిరుమల లడ్డూ తిన్నారా అని వంగలపూడి అనిత ప్రశ్నించారు. అక్షింతలు వేసిన వెంటనే దులుపుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు. ప్రసాదాన్ని టిష్యూ పేపర్‌లో పెట్టి పక్కన పడేసే వ్యక్తులు వాళ్లు అని అన్నారు. తప్పు చేసి క్షమాపణ కూడా కోరడం లేదని వైఎస్ జగన్‌పై వంగలపూడి అనిత మండిపడ్డారు. తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ వ్యవహారాన్ని విచారించేందుకు సిట్ ఏర్పాటు చేయడాన్ని జగన్ తప్పుబట్టడంపైనా ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ పోలీసులతో కాకపోతే సాక్షి ఉద్యోగులతో వేయాలా అని ప్రశ్నించారు. గతంలో మీ దగ్గర పనిచేసిన పోలీసులే సిట్‌లో ఉన్నారని చెప్పారు. తప్పు చేయకపోతే విజిలెన్స్ రిపోర్టుపై కోర్టుకు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తిరుమల విషయంలో గ్యాగ్ ఆర్డర్ కోసం ఎందుకు కేసు వేశారని నిలదీశారు. డిక్లరేషన్ ఇచ్చి గుడిలోకి వెళ్లడానికి ఇబ్బంది ఏంటి అని జగన్‌ను వంగలపూడి అనిత ప్రశ్నించారు. హైందవ సాంప్రదాయలను ఎందుకు గౌరవించడం లేదని ప్రశ్నించారు. మసీదులు, చర్చిలు, ఆలయాలకు ప్రత్యేక ఆచారాలు ఉంటాయని.. ఆయా ప్రార్థనా మందిరాలకు వెళ్లినప్పుడు ఆ ఆచారాలను గౌరవించాలని ఆమె వివరించారు. జగన్ ఏర్పాటు చేసిన పాలక మండలిలో ఒక్క దళితుడికి కూడా అవకాశం ఇవ్వలేదని అనిత గుర్తుచేశారు. అలాంటి జగన్ ఆలయంలో దళితుల ప్రవేశంపై మాట్లాడుతున్నారని విమర్శించారు. నేను హిందువును.. నువ్వు నీ మతమేంటో ధైర్యంగా చెప్పగలవా అని జగన్‌ను వంగలపూడి అనిత ప్రశ్నించారు.

మూసీలో నీళ్లు పారించాలి అనుకుంటున్నావా..?

- పేదోళ్ల కన్నీళ్లు, రక్తం పారించాలి అనుకుంటున్నావా..?

-మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : మూసీ ప్రక్షాళన పేరిట.. నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నిర్మాణాలను కూల్చేసేందుకు సిద్ధమైన సీఎం రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగావు. మూసీలో నీళ్లు పారించాలి అనుకుంటున్నావా..? పేదోళ్ల కన్నీళ్లు, రక్తం పారించాలి అనుకుంటున్నావా..? అని రేవంత్‌పై హరీశ్‌రావు మండిపడ్డారు. గాంధీ ఆస్పత్రి వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ హైడ్రా వేధింపులు భరించలేక.. ఆందోళనతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికే 3 ఆత్మహత్యలు జరిగాయి. ఇంకా ఎంత మందిని చంపదలచుకున్నావు. బుచ్చమ్మది ఆత్మహత్య కాదు.. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య. నీ యొక్క తప్పిదాలు, చర్యల వల్ల పేదోళ్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేని కోసం మూసీ సుందరీకరణ చేస్తున్నవ్. ఎంత మందిని పొట్టన పెట్టుకోదలుచుకున్నావ్.. ఈ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి.. వాటిని పరిష్కరించు అని హరీశ్ రావు సూచించారు. గాంధీ ఆస్పత్రిలోని ప్రయివేటు మెడికల్ షాపుల వద్ద లైన్లలో నిలబడి మందులు కొంటున్నారు. ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే పారాసిటామల్, గ్యాస్ సమస్యకు వాడే మందులేక విలవిలలాడిపోతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వీర్యం చేశారు రేవంత్ రెడ్డి. రెసిడెన్షియల్ హాస్టల్‌లో పిల్లలు అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారు. వ్యాధులతో లక్షలాది మంది బాధపడుతున్నారు. ఆ పనుల మీద రివ్యూ చేయమంటే కూల్చే పనిమీద పడ్డడు. నీవు కట్టే పని చేయ్.. హైదరాబాద్‌ను నిలబెట్టే పయత్నం చేయ్. ఈ పిచ్చి ప్రయత్నాలు మానుకో.. కూల్చివేతలు మానుకో.. పేద ప్రజల ఉసురు పోసుకోవద్దని హెచ్చరిస్తున్నాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం కల్తీ చేసింది

-అన్యమతస్తులను టీటీడీలోకి తీసుకోవద్దని చెప్పినా కూడా ఆనాడు మాట వినలేదు

-బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

విజయవాడ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం కల్తీ చేసిందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అన్యమతస్తులను టీటీడీలోకి తీసుకోవద్దని చెప్పినా కూడా ఆనాడు మాజీ సీఎం జగన్ తమ మాట వినలేదని అన్నారు.

తిరుమల గురించి లక్షలాది మంది సంతకాల సేకరణ చేసి ఇచ్చినా జగన్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ సభ్యత్వ నమోదుపై రాష్ట్రస్థాయి సమావేశం ఇవాళ(శుక్రవారం) జరిగింది. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానాన్ని ప్రజల కోసం అమలు చేస్తోందని దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. నేడు ఏపీలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మంచి పాలన సాగుతుందని అన్నారు. 13 జిల్లాల్లో వైసీపీ నేతలకు నచ్చిన వారికి ఇసుక రీచ్‌లు కట్టబెట్టి దోపిడీ చేశారని దగ్గుబాటి పురంధేశ్వరి ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు. బీజేపీ ప్రజల వద్దకాన నిలబడుతుందని.. వారి కోసం కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి నేతలు కలిసి నడవాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో కూడా ఏపీ అభివృద్ధికి మోదీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. పోలవరం నిర్మాణం కూడా పూర్తి చేసి, రైతుల కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కొంతమంది రాద్ధాంతం చేస్తున్నారని దగ్గుబాటి పురంధేశ్వరి మండిపడ్డారు. స్టీల్ పాంట్‌ను లాభాల బాటలో ఎలా నడిపించాలనే దానిపై ఇటీవల సీఎం చంద్రబాబు కూడా సమీక్ష చేశారని దగ్గుబాటి పురంధేశ్వరి గుర్తుచేశారు.

ప్రియాంకను ఆశీర్వదించిన కోసూరి శ్రీనివాసరావు

ఖమ్మం, సెప్టెంబర్ 287 : (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం పట్టణ కేంద్రంలో వరంగల్ క్రాస్ రోడ్ వార్త ఆఫీస్ పక్కన చింతమళ్ళ ప్రకాష్ రావు(లేటు) వసంతకుమారి దంపతుల కనిష్ట కుమార్తె ప్రియాంక ప్రధాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, నాయకులు మాచర్ల సురేష్ గౌడ్, పునాటి బాబు, కోసూరి సైదారావు, తొలుపునూరి ఉదయ్, మంద జానకి రాములు, సూతగాని వెంకటేష్, మొక్కా శశి, ఉపేందర్, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలి..

-బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్,

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ బాపూజీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ జయంతి సందర్భంగా హాజరైన మంత్రులను కోరారు . తెలంగాణ రాష్ట్రం వచ్చి పది ఏళ్లయినా ఇప్పటికీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కి సరైన గౌరవం దక్కలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అయినా బాపూజీని రాష్ట్ర జాతిపితగా గుర్తించి ప్రకటించాలని కోరారు. బాపూజీ గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక చొరవ చూపి.. కేబినెట్ మీటింగ్లో ఒక నిర్ణయం తీసుకొని.. కేంద్రానికి తెలియజేయాలని కోరారు.

హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసు సురేష్ మాట్లాడుతూ.. ఆనాడు నిజాం ప్రభుత్వంపై జరిగిన వ్యతిరేక పోరాటంలో ఎంతోమందికి సాయుధ రైతాంగ పోరాట యోధులకు కొండా లక్ష్మణ్ బాపూజీ న్యాయ సహాయం చేశారని గుర్తు చేశారు. నిజాం పరిపాలనతో విసుగుచెంది ఏకంగా నిజాముపై బాంబు విసిరిన ధీరత్వం బాపూజీదని కొనియాడారు.. చాకలి ఐలమ్మ భర్త నరసింహను విస్నూరు దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి జైల్లో పెడితే ఐలమ్మ కుటుంబానికి అండగా న్యాయపోరాటం చేశారన్నారు. హైదరాబాదు నుంచి భువనగిరి వరకు సైకిల్ పై వెళ్లి జైలు నుంచి విడుదల చేయించారని చెప్పారు. అణగారిన, అట్టడుగు వర్గాల కోసం చివరి శ్వాస వరకు కూడా బాపూజీ ఎంతో కృషి చేశారని చెప్పారు. బాపూజీ చివరి శ్వాస వరకు కూడా సామాజిక తెలంగాణ కోరుకున్నారని చెప్పారు. 2014 నుంచి 2018 వరకు దాదాపు 300 నుంచి 350 మంది వరకు చేనేత కార్మికులు వివిధ రకాల కారణాలతో ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఇంటి పెద్ద దిక్కు లేక రోడ్డున పడ్డ చేనేత కార్మికుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. 2018 నుంచి మాత్రమే ఇన్సూరెన్స్ అమలైనందున.. అంతకుముందు ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. చేనేత అభివృద్ధికి.. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు.. చేనేత వితంతు మహిళలకు కనీసం 10 లక్షల ఎక్స్గ్రేషియా డబల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగానే అట్టడుగు వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ చేనేత వర్గానికి చెందిన పద్మశాలీలు పెద్ద సంఖ్యలో పోటీ చేయాలని కోరారు. ఎమ్మెల్యేలు ఉన్న పద్మశాలి కి చెందిన ఎమ్మెల్యేలు.. క్రమక్రమంగా చట్టసభల్లో తగ్గుతూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ దేశంలోని 14 రాష్ట్రాల్లో పద్మశాలి కుటుంబాలు బలంగా ఉన్నాయని చెప్పారు. పద్మశాలీలకు న్యాయం జరిగితేనే బీసీలకు కూడా న్యాయం జరిగినట్లు అని చెప్పారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసినా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు గత ప్రభుత్వ హాయంలో న్యాయం జరగలేదని..కనీసం కాంగ్రెస్ గవర్నమెంట్ లో అయినా వారికి న్యాయం చేసి .. నామినేటెడ్ పదవులు లాంటివి ఇచ్చి గౌరవించాలని కోరారు. జయంతి వేడుకలో మంత్రులకు ప్రజామోదంతో దాసు సురేశ్ విన్నపము.. సానుకూలంగా స్పందించిన మంత్రులు పొన్నం , సీతక్క, తుమ్మల , జూపల్లి కృష్ణా రావు .

అంతకుముందు ఉదయం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న జలదృశ్యంలోని బాపూజీ విగ్రహానికి దాసు సురేష్ ఇతర బీసీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అంబేద్కర్ వాదులుగా చూడాలని విజ్ఞప్తి

- మాల మహానాడు నేతలు

ఖమ్మం, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి): ఎమ్మెల్యే కేఆర్

నాగరాజు మాల మహారాజ్ కానీ, మనువాద మంద బుద్ధితో చెబుతున్నట్లు కాదు. నాగరాజు మాటలు వక్రీకరించవద్దు హైదరాబాదులో జరిగిన మాల ఉద్యోగ సదస్సులో మహారాజు మాట్లాడిన మాటలు ఎవరిని వక్రీకరించినట్లు లేవని అన్నారు. మాదిగలు మంచి మనసుతో చదువు కోవాలి గాని కించపరిచినట్లుగా మాట్లాడటం వారికి తగదు. గతంలో వర్గీకరణ చెల్లదని సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చినప్పుడు మాదిగలు 20 సంవత్సరాల నుండి వర్గీకరణ ముసుగులో మాలల మీద మాదిగలు ఎన్నో అవాకులు చవాకులు పేల్చారు. మీకు ఈ రోజు సుప్రీమ్ కోర్టు అనుకూలంగా ఇచ్చిన తీర్పును న్యాయమన్నారు వర్గీకరణ చెల్లదని ఆ రోజు తీర్పునిస్తే చట్టపరం గా అనేక పోరాటాలు చేశారు. మీకు మాలలు ఎక్కడ అడ్డు రాలేదు కానీ ఈరోజు వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు మాట్లాడితే మా పైన దుర్భాషలాడుతున్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడకూడదని ఆరోజు మీకు తెలియదా? ఈరోజు సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా మాలలు మాట్లాడుతుంటే నోటికి వచ్చినట్టు మాట్లాడటం అసభ్యకర పదాలు వాడటం మీకు ఎట్లా కరెక్ట్ అనుకుంటున్నారు. ఆరోజు మీరు వ్యతిరేకంగా మాట్లాడితే కరెక్టు ఈరోజు మేము వ్యతిరేకిస్తే తప్పా? నాగరాజు మాట్లాడింది కుల గణన జరిగిన తర్వాతనే వర్గీకరణ చేయాలన్నారు గాని మాదిగలను ఎక్కడ దూషించి ద్వేశంగా మాట్లాడింది లేదు. ఇప్పటికైనా రెండు కులాల మధ్య ఘర్షణ వాతావరణం లేకుండా సోదర భావంతో ఉండేటట్లుగా ప్రయత్నించాలని కాని మనువాద బుద్ధితో మాట్లాడవద్దని అంబేద్కర్ వాదులుగా మాట్లాడాలని మాలలను మనువాదులుగా అనొద్దని అంబేద్కర్ వాదులుగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఈ విలేకరుల సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో మాల మహానాడు గౌరవ సలహాలు గుంతెటి వీరభద్రయ్య, లింగాల రవికుమార్, గులగట్టు ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, దమళ్ల సత్యం, చిలకబత్తిని కనకయ్య, స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, ఉపాధ్యక్షులు కొరివి భాస్కర్, ఎర్ర గంగాధర్, గొట్టేముక్కల శ్రీను, కామల్ల కనకరత్నం, మీడియా కన్వీనర్ పాగాయోనా, గూగులోత్ రవీందర్లతో పాటు తదితరులున్నారు.

మొగిలి ఘాట్ రోడ్డులో ప్రమాదం.. మహిళ మృతి

చిత్తూరు, సెప్టెంబర్ 28 : చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మొగిలి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగి.. ఇద్దరు దుర్మరణం పాలైన సంఘటన మరువకముందే శనివారం ఉదయం మరో దుర్ఘటన జరిగింది. వెనుక నుండి వస్తున్న కారు అతివేగంతో ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నం చేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

ఈ ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. 10 రోజుల వ్యవధిలో ఒకే స్థలంలో నాలుగు ప్రమాదాలు జరగడం గమనార్హం.

పలమనేరు వైపు నుంచి చిన్న హిటాచీల రోడ్డుతో వస్తున్న లారీని వెనుక నుంచి వస్తున్న కారు అతి వేగంతో వస్తూ ఓవర్ టక్ చేయడానికి ప్రయత్నం చేసింది. ఈ ఘటనలో కారును లారీ వెనుక వైపు తగిలింది. లారీ కుడి వైపు తిప్పడానికి ప్రయత్నం చేయగా, రోడ్డు పక్కన నడిచి వెళ్తున్న మహిళను ఢీకొంది. ఈ ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. లారీ అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది.

హిజ్‌బొల్లా చీఫ్‌ను అంతమొందించేందుకు 80 టన్నులకుపైగా బాంబులు

న్యూ డిల్లీ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హిజ్‌బొల్లా అధినేత హస్సన్ నస్రల్లా హతమైన విషయం తెలిసిందే. హిజ్‌బొల్లా చీఫ్‌ను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ ఏకంగా 80 టన్నులకుపైగా బాంబులను వాడినట్లు స్థానిక మీడియా నివేదించింది. నస్రల్లాను అంతమొందించడమే లక్ష్యంగా లెబనాన్ రాజధాని బీరుట్‌పై శుక్రవారం ఇజ్రాయెల్ భీకర దాడులకు తెగబడిన విషయం తెలిసిందే. బీరుట్‌లో ఉన్న బిల్డింగ్‌లపై వైమానిక దాడులకు పాల్పడింది. ఆ సిటీలో ఉన్న హిజ్‌బొల్లా కమాండ్ సెంటర్‌పై తీవ్ర స్థాయిలో వైమానిక దాడి జరిగింది. దక్షిణ లెబనాన్‌లోని దాహియాలోని భూగర్భంలో ఉన్న హిజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. సుమారు 80కిపైగా బాంబులను హిజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై వేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. బంకర్లలోకి చొచ్చుకెళ్లేంత బరువు ఉన్న బాంబులను ఐడీఎఫ్ వాడినట్లు పేర్కొంది. ఇందుకోసం ఉపయోగించిన ఒక్కో బాంబు సగటున ఒక టన్ను బరువు ఉంటుందని తెలిపింది. మరోవైపు తమ దాడుల్లో హిజ్‌బొల్లా చీఫ్ హతమైనట్లు ఇజ్రాయెల్ సైన్యం శనివారం ధ్రువీకరించింది. 'హసన్ నస్రల్లా ఇకపై ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేయలేరు' అంటూ ఐడీఎఫ్ ట్వీట్ చేసింది. ఇదిలా ఉండగా.. నస్రల్లా హతం వేళ ఇరాన్ అప్రమత్తమైంది. భద్రతా కారణాల దృష్ట్యా తన సుప్రీమ్ లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంబంధిత అధికారులు వెల్లడించినట్లుగా అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అదే సమయంలో నస్రల్లా హతం వేళ తదుపరి కార్యాచరణ విషయంలో హిజ్‌బొల్లా, ఇతర సంస్థలతో ఇరాన్ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు సరదు అధికారులు వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా నివేదించింది.

స్టీల్ ప్లాంట్ లో కార్మికుల తొలగింపు- 30న పాదయాత్రకు పిలుపు

అమరావతి, సెప్టెంబర్ 28 : నాలుగు వేల మంది కాంట్రాక్టు కార్మికుల గేట్‌పాస్‌లను వెనక్కి తీసుకోవాలంటూ హెచ్ఒడిలకు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇది తొలగింపు చర్యేనంటూ ఒక్కసారిగా పిడుగుపడిన మాదిరిగా ఉక్కు ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మికులు నిర్ఘాంతపోయారు. కేంద్రం ఆదేశాల ప్రకారం ఒక క్రమ పద్ధతిలో కార్మికుల తగ్గింపు ప్రక్రియను స్టీల్‌ప్లాంట్ వేగవంతం చేసింది. ఓ పక్క టీడీపీ కూటమి నేతలు, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ మొదలుకొని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రైవేటీకరణ జరగదని చెబుతున్న దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వ చర్యలున్నాయి. జనరల్ షిఫ్టుల్లో ఉండే ఇంజ నీరింగ్ ఇన్‌ఛార్జులు అందరితోనూ యాజమాన్యం సమావేశం నిర్వహిం చింది. 30శాతం కాంట్రాక్టు కార్మికు లను తక్షణం విధుల నుంచి వెనక్కి పంపాలని ఆదేశించింది. వారి గేట్‌పాస్‌లను వెనక్కి తీసుకోవాలని ప్లాంట్‌లోని వివిధ విభాగాల్లోని కాంట్రాక్టర్లకు, సూపర్‌వైజర్లకు హుకుం జారీ చేసింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం తక్షణమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాంట్రాక్టు కార్మి కులంతా తమ గేట్ పాస్‌లను ఇవ్వ కూడదని నిర్ణయించినట్లు స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు వర్కర్స్ (సిఐటియు) నాయకులు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఓవైపు బ్లాస్ట్ ఫర్నేస్‌లు మూడింటిలో రెండింటిని మూసేసి ఉత్పత్తిని రోజుకు నాలుగు వేల టన్నులకు యాజమాన్యం దిగజార్చింది.

ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తున్నది

-తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితుల మొర

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: హైడ్రా బాధితులు తెలంగాణ భవన్‌కు చేరుకుంటున్నారు. కేటీఆర్‌ను కలిసి తమ గోడు ఏళ్ళబోసుకుంటామని చెబుతున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పేరుతో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తున్నది. దీనికితోడు ఆపరేషన్ మూసీ పేరుతో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు మార్కింగ్ చేస్తుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. ఈ నేపథ్యంలో బాధితులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. దీంతో శనివారం ఉదయం హైడ్రా బాధితులు ఒక్కొక్కరిగా తెలంగాణ భవన్‌కు చేరుకుంటున్నారు. కంటి మీద కునుకు ఉండట్లేదని, ఎవరికి చెప్పుకోవాలో తముకు అర్థం కావట్లేదని బాధితు కన్నీటి పర్యంతమవుతున్నారు. పైసా పైసా కూడబెట్టి ఇండ్లు కట్టుకున్నామని ఓ మహిళ తెలి

బ్రాహ్మణ పూజారులపైన జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించాలి

అందేపల్లి కనకదుర్గ బ్రాహ్మణ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కుందేటి ప్రసాద్ శర్మ

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సనాతన ధర్మ కోసం కృషి చేస్తున్న బ్రాహ్మణ పూజారుల పైన హిందు వ్యతిరేక శక్తులు జరుపుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించాలని సనాతన ధర్మ పరిరక్షకులు, అందేపల్లి కనకదుర్గ బ్రాహ్మణ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కుందేటి ప్రసాద్ శర్మ కోరారు. శనివారం వారసిగూడ లోని సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంఘం తరఫున 13 సంవత్సరాలుగా సనాతన ధర్మం ప్రకారం నగరంలోని బ్రాహ్మణ కుటుంబలకు పితృ పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అయితే ఈ కార్యక్రమాల వల్ల తమకు ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపిస్తూ తమ చుట్టుపక్కల వారు తమ పైన ఈనెల 26న తేదీన దాడి, దౌర్జన్యం చేశారని తెలిపారు. తాము ఇక్కడ క్షుద్ర పూజలు చేయలేదని కేవలం హిందూ ధర్మ ప్రకారం బ్రాహ్మణ కుటుంబముకులకు పూజలు చేయడం చూసి హిందూ వ్యతిరేక శక్తులు కావాలనే తమను ఇబ్బందులు గుర్తిస్తున్నారని వీరించి తమకు రక్షణ కల్పించాలని కోరారు. అంతేకాకుండా తమ ఇంటిని , కార్యాలయాన్ని కూల్చి వేయిస్తామని వెరీ స్మట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణుల ఇంటిలో ఎవరైనా చనిపోతే వారు తమ ఇండ్లలో వారికి పితృ పూజలు చేయరని చెప్పారు. వారికోసం నగరంలో అనేక పూజా నిర్వహణ సంస్థలు ఉన్నాయని అందులో తనది ఒకటని ప్రసాద్ శర్మ తెలిపారు. తాము చేసేది క్షుద్ర పూజలు కాదని వాటివల్ల ఎవరికి ఎలాంటి ప్రాణస్టం అని ఇతని ఇబ్బందులు గాని తలెత్తవని గమనించాలని ఆయన సూచించారు. అయితే ఎవరైతే పితృ పూజలు చేయించుకుంటారో వారు తమ వద్దకు వచ్చి వారి కి సంబంధించిన పితృ పూజలు చేయించుకుని పేద బ్రాహ్మణులకు అన్నదాన కార్యక్రమం సేవా కార్యక్రమాలు చేస్తారని ఆయన తెలిపారు. ఇతర కుల స్తులు తమ పితృ పూజలను తమ ఇండ్లలో లేదా, తమ ఇంటి ముందు టెంట్లు వేసుకొని చేసుకుంటారని చెప్పారు,బ్రాహ్మణులు అలా చేసుకోరని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ తాము చేసే ఈ కార్యక్రమాలపై కొంతమంది తమపై కక్ష గట్టు కార్యక్రమాలు నిర్వహించకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తూ తమ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము బ్రాహ్మణ వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్నామని తనతో పాటు పలువురు పేద పూజారులకు ఉపాధి కల్పిస్తు న్నామని ఆయన తెలిపారు. తమపై దాడి చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు, తూర్పు మండలం అడిషనల్ డీసీపీ నర్సయ్యకు కూడా తెలియజేశామని ప్రసాదు శర్మ తెలిపారు. తమకు జరుగుతున్న అన్యాయం పైన సనాతన ధర్మ పరిరక్షణ సంస్థలు, హిందూ ధర్మం పరిరక్షణ సంఘాలు హిందువులందరూ తమకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు పిల్లలమర్రి శేషగిరిరావు, తమ్మనూరి శ్రీధర్ తదితరు పాల్గొన్నారు

నేషనల్ రెస్పాన్సిబుల్ టూరిజం ఇనిషియేటివ్ ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : 'పర్యాటన్ మిత్ర, పర్యాటన్ దీదీ' పేరుతో నేషనల్ రెస్పాన్సిబుల్ టూరిజం ఇనిషియేటివ్‌ను పర్యాటక శాఖ ప్రారంభించింది. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభి, ంచారు.

పర్యాటకాన్ని సామాజిక సమ్మేళనం, ఉపాధి కల్పన, ఆర్థిక పురోగతి కోసం చోదకశక్తిగా ఉపయోగించాలనే ప్రధాన మంత్రి దార్శనికత మేరకు పర్యాటక శాఖ భారత్ లోని 6 పర్యాటక కేంద్రాల్లో పర్యాటన్ మిత్ర, పర్యాటన్ దీదీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆ పర్యాటక కేంద్రాలు ఓర్చా (మధ్య ప్రదేశ్), గండికోట (ఆంధ్ర ప్రదేశ్), బోధ్ గయ (బిహార్), ఐజ్వాల్ (మిజోరం), జోధ్‌పూర్ (రాజస్థాన్), శ్రీ విజయ పురం(అండమాన్-నికోబార్).

ఈ కార్యక్రమం ద్వారా, పర్యాటక శాఖ ఆయా పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు మంచి అనుభవాన్ని అందించే లక్ష్యంతో, ఆ ప్రాంతాలకు చెందిన ప్రముఖ రాయబారులు, కథకుల వంటి 'పర్యాటక-హితమైన' వ్యక్తులు పర్యాటకులతో మమేకమయ్యేలా ఏర్పాట్లు చేస్తుంది.

పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులతో మాట్లాడుతూ, వారితో నిమగ్న మయ్యే వ్యక్తులందరికీ పర్యాటక సంబంధిత శిక్షణను, అవగాహనను అందించడం ద్వారా ఇది సాధ్యమవుతుంది.

'అతిథి దేవో భవ' స్ఫూర్తితో, క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, రైల్వే స్టేషన్‌లలో సిబ్బంది, విమానాశ్రయాలు, బస్ స్టేషన్లు, హోటల్ సిబ్బంది, రెస్టారెంట్ కార్మికులు, హోమ్‌స్టే యజమానులు, టూర్ గైడ్‌లు, పోలీసు సిబ్బంది, వీధి వ్యాపారులు, దుకాణదారులు, విద్యార్థులు సహా మరెంతో మందికి శిక్షణ అందించి, అవగాహన కల్పించారు. పర్యాటకం ప్రాముఖ్య తను, సాధారణ శుభ్రత, భద్రత, సుస్థిరత, పర్యాటకులకు ఆతిథ్యం, సంరక్షణ విషయంలో అత్యున్నత ప్రమాణాలను అనుసరించాల్సిన ప్రాముఖ్యత గురించి వారికి అవగాన కల్పించారు.

ఈ వ్యక్తులకు ఆ పర్యాటక ప్రదేశాలకు సంబంధించిన స్థానిక కథనాలతో పాటు, అంతగా ప్రచారంలో లేని పర్యాటక అద్భుతాలను గురించి కూడా అవగాహన కల్పించారు. అందువల్ల పర్యాటకులతో సంభాషించే వీరు స్థానిక రాయబారులుగా, కథకులుగా పర్యాటకులకు అన్ని విధాలుగా సానుకూల అనుభవాన్ని కలిగించేందుకు కృషి చేస్తారు.

పర్యాటన్ మిత్ర, పర్యాటన్ దీదీ కార్యక్రమం ద్వారా, వారనత్వ ప్రదేశాలను చూపించడం, విభిన్న ఆహార పదార్థాలను రుచి చూపించే పర్యటనలు, హస్తకళా ప్రదర్శనలు, పర్వతారోహణలు, మంచి గృహ వసతి వంటి కొత్త పర్యాటక అంశాలు, అనుభవాలను అభివృద్ధి చేసేందుకు స్థానిక మహిళలు, యువతకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. దీని ద్వారా గృహ వసతి కల్పిస్తూ ఇంటి యజమానులుగా, వివిధ ఆహార, వంటకాల రుచుల అనుభవాలను అందించే వారిగా, సాంస్కృతి గైడ్, ప్రకృతి సంబంధ గైడ్, సాహసోపేత కార్యక్రమాల గైడ్ వంటి వివిధ పర్యాటక సంబంధ రంగాల్లో లాభదాయక ఉపాధి పొందడం కోసం స్థానికులు ఈ అవకాశాలను వినియోగించుకోవచ్చు.

దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల దృష్టిని ఆకర్షించేందుకు వారికి మరపురాని అనుభవాలను అందించం కోసం స్థానికులకు డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ సాధనాల్లో సాధారణ శిక్షణతో పాటు ఈ పర్యాటక సంబంధ శిక్షణ కూడా అందించారు. ఈ ఏడాది ఆగస్టు 15న ప్రయోగాత్మకంగా ఆరు పర్యాటక ప్రదేశాల్లో ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే సుమారు 3000 మంది పర్యాటన్ మిత్రలు పర్యాటకులకు సానుకూల అనుభవాలను అందించడంలో శిక్షణ పొందారు.పర్యాటన్ మిత్ర, పర్యాటన్ దీదీల కృషి కారణంగా, పర్యాటక శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన డానికి, పర్యాటక రంగంలో భాగస్వామ ులయ్యేందుకు స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.పర్యాటన్ మిత్రల ద్వారా పర్యాటక ప్రదేశాల్లో పర్యాటకులు సానుకూల అనుభవాన్ని పొందేలా చేయడం కోసం ఆయా పర్యాటక ప్రదేశాల పర్యాటన్ మిత్ర, దీదీలకు రాబోయే కాలంలో పర్యాటక శాఖ ప్రత్యేక బ్యాడ్జ్, గుర్తింపును అందించనుంది.

స్వదేశీ పరిజ్ఞానంతో సాయుధ దళాల బలోపేతం కీలకం, మిలిటరీ కాలేజ్ ఆఫ్ టెలీకామ్ ఇంజినీరింగ్‌లో 'సీడాక్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్' ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : రక్షణ రంగంలో అత్యాధునిక, సృజనాత్మక పరిష్కారాలకు ఊతమిచ్చే లక్ష్యంతో, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ-'మెయిటి', మిలిటరీ కాలేజ్ ఆఫ్ టెలీకామ్ ఇంజినీరింగ్ -'ఎంసిటిఇ' ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఖరారయ్యింది. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా - 'మెయిటి' పరిశోధన, అభివృద్ధి విభాగాలు స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన వివిధ ఉత్పత్తులను 'ఎంసిటిఇ'కి అందించాయి.

నూతన సాంకేతికతల వినియోగం శీఘ్రతరం

'మెయిటి' మాజీ సహాయమంత్రి, సైన్యాధ్యక్షుడి మధ్య 2023 సమావేశంలో చర్చించిన అంశాల అమలు నిమిత్తం, మంత్రిత్వశాఖ కార్యదర్శి, పరిశోధన, అభివృద్ధి విభాగాల అధిపతులు కళాశాల సందర్శన చేపట్టి, కృత్రిమ మేధ , క్వాంటమ్, చిప్ డిజైన్, 5జి, వ్యూహాత్మక ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ తదితర కీలక రంగాల్లో ఉమ్మడి పరిశోధన అభివృద్ధి కార్యకలాపాలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. పెరుగుతున్న భారత సైన్యం అవసరాలు, కొత్త సవాళ్ళ పరిష్కారాలలో నూతన సాంకేతికత నహాకరిస్తుంది. అత్యాధునిక సాంకేతికతల కోసం 'మెయిటి' చేపట్టే పరిశోధనల్లో 'ఎంసిటిఇ' భాగస్వామి అవుతుంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఎదుగుదలకు అనువైన వాతావరణాన్ని కల్పించి, ఆలోచనలు, సాంకేతికతల మార్పిడిని భాగస్వామ్యం ప్రోత్సహిస్తుంది.

'ఎంసిటిఇ' లో 'సీడాక్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్' ఏర్పాటు

స్వదేశీ పరిజ్ఞానంతో సాయుధ దళాల బలోపేతం కీలకమనీ, మిలిటరీ కాలేజ్ ఆఫ్ టెలీకామ్ ఇంజినీరింగ్ లో 'సీడాక్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్' ఏర్పాటు ప్రస్తావన ప్రశంసనీయమనీ, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణన్ పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక జాతీయ సంస్థ-ఎన్ఐఇఎల్ఐటి, సైన్యానికి శిక్షణనందించేందుకు ముందుకు రావడాన్ని ప్రశంసించిన కృష్ణన్, 'ఎంసిటిఇ' లో మిలిటరీ టెక్నాలజీ రీసర్చ్ అండ్ ఇంక్యుబేషన్ కేంద్రం ఏర్పాటుకు మద్దతు తెలిపారు.

యుద్ధరంగ అవసరాలను గురించి అధ్యయనం చేసేందుకు పరిశోధకుల సహకారం

వికసిత్ భారత్ లక్ష్య సాధన, సామర్థ్యాల సంపూర్ణ సాకారం కోసం సైన్యం, పరిశోధకుల మధ్య సహకారం తప్పనిసరి అని మిలిటరీ కాలేజ్ ఆఫ్ టెలీకామ్ ఇంజినీరింగ్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ కె. హెచ్. గవాస్ పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం రక్షణ రంగంలో సృజనాత్మక పరిష్కారాలకు దారితీయగలదన్న నమ్మకాన్ని వ్యక్తం చేసిన శ్రీ గవాస్, ఎప్పటికప్పుడు మారుతున్న యుద్ధరంగ సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో సైతం భాగస్వామ్యం ఉపయోగపడుతుందన్నారు.

పోషకాలతో కూడిన సమతుల్యత ఆహారమే ఆరోగ్యానికి శ్రీరామ రక్షా..

- ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి
- జాతీయ పోషకాహార మాసోత్సవం సందర్భంగా...

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆహారం మనిషికి నిత్యవసరం. కానీ ఏది తినాలి? ఏది పడితే అది తినకుండా పోషక విలువలన్న ఆహారం తీసుకుంటేనే శ్రేయస్కరం. జాతీయ పోషకాహార మాసోత్సవం సందర్భంగా ఎలాంటి పోషకాహారం తీసుకోవాలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి కథనం ద్వారా తెలుసుకుందాం!

1.గర్భిణులు బాలింతలకు ఆరోగ్య రక్షణ:

గర్భధారణ సమయములో శరీరానికి పోషకాహారం చాలా అత్యవసరం. ఎందుకంటే అది పిండాభివృద్ధి అభివృద్ధి దశ. పిండం అభివృద్ధి చెందేందుకు అదనపు ఆహారం తప్పనిసరిగా కావాలి. కాబట్టి పోషకాహారం పట్ల నిర్లక్ష్యం చెయ్యకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆ సమయములో శరీరములో కొవ్వు నిల్వల వల్ల పోషకాహారము అనివార్యత ఏర్పడుతుంది. ఇది బాలింతల విషయానికి వస్తే బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల శరీరంలోని శక్తిని కోల్పోతుంది. దాన్ని పూడ్చేం దుకు సమపాళ్లలో నాణ్యమైన ఆహారం ఇవ్వాల్సి వస్తుంది. దీనికోసం అదనపు ఆహారం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకోసమే ముందస్తు ప్రణాళికగా గర్భధారణ సమయం లోనే పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని అధికంగా తీసుకుంటే మంచిది. దీనికి తోడు తృణధాన్యాలు, మొలకెత్తిన గింజలు, పులియబెట్టిన ఆహారం తీసుకోవాలి.

2.ఉప్పు మితముగా:

ఉప్పు లేనిది ఏ ఆహారం తీసుకోలేని వాళ్ళు చాలామంది ఉంటారు. సోడియం మితమైన ఆహారం ప్రతి వ్యక్తికి అవసరమే. అయితే దాన్ని కూడా మితంగా తీసుకోవాలి. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి ముప్పు అనే విషయం గ్రహించాలి. సోడియం శరీరానికి అదనపు సెల్యులాయిడ్ ద్రవముగా పనిచేస్తుంది. శరీరంలో నరాల వనితీరు సక్రమంగా జరగటంలో సోడియం ఉపకారిగా పనిచేస్తుంది.

అయితే దీనిని బ్యాలెన్స్ గా తీసుకోవాలి. పరిమితి కంటే మించి తీసుకుంటే ఇది కిడ్నీపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సోడియం క్లోరైడ్ ను అధికంగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, కడుపులో క్యాన్సర్ వంటివి వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల అవసరాన్ని బట్టి సోడియం కు బదులు పొటాషియం తీసుకోవాలి. చిన్న వయసు నుంచే ముడి ఉప్పును అలవాటు చేయాలి.

3.ఇంట్లో చేసిన ఆహారం:

పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం అనేది చాలా ముఖ్యం. ఆరు నెలలు దాటిన తర్వాత మాత్రమే ఒక వైపు పాలు ఇస్తూనే మరోవైపు పోషకాహారానికి అలవాటు చేయాలి. ఇంట్లో చేసిన పోషక విలువలు ఉన్నఘ ణాహారమే ఇస్తే మంచిది. జీర్ణం అవ్వడానికి కూడా మంచి అవకాశం ఉంటుంది. అది కూడా పాక్షిక ఘన ఆహారమే ఉత్తమం. తగిన మోతాదులో సప్లిమెంట్స్ ఇవ్వాలి .వీటివల్ల పోషకాహార లోపము నిరోధించబడుతుంది. ఆహారం తయారు చేసేటప్పుడు, తినేటప్పుడు పరిశుభ్రత పాటించాలి. లేకపోతే పిల్లలలో అతిసారం సోకుతుంది. ముందే చెప్పినట్లు ఆరు నెలలు వరకు పాలు ఇచ్చి ఇక అయిపోయింది అనుకోవడం సరైనది కాదు. ఆరు నెలల తర్వాత క్రమ క్రమంగా పాలు తగ్గిస్తూ పాక్షిక ఘణాహారం రుచి చూపించాలి. రోజువారీగా బిడ్డకు మూడు నుంచి నాలుగు సార్లు ఈ ఆహారం ఇస్తుండాలి.

4.వయసుకు తగిన ఆహారం:

ఏ వయసుకు తగిన ఆహారం ఆ వయసుకు ఇస్తే మంచిది. ఆరోగ్యం, అనారోగ్యం అనేది ఈ వయో ఆధారిత నియమాలు పాటించకపోవడం వల్ల ఏర్పడతాయి. కాబట్టి ముఖ్యముగా పిల్లలకు ఏమి ఇవ్వాలి? యుక్త వయసు వారికి ఏమి ఇవ్వాలి? అనే విషయంలో స్పష్టత ఉండాలి.

దీనికోసం పోషక విలువలున్న సమతుల ఆహారం ఇవ్వాలి. బాల్య దశలో తగిన ఆహారం ఇవ్వాలి. అంతో ఇనీతో శారీరక శ్రమ కూడా అవసరమే. బిఎంఐ, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించటానికి, విటమిన్ లోపాలను నిర్ధారించడానికి వయో ఆధారిత ఆహారం ఇవ్వడం అవసరం. సాధారణ అంటూ వ్యాధులు, పోషకాహార లోపాలపై ప్రభావం చూపిస్తాయి.

5.సమతుల్యత కోసం వైవిధ్య ఆహారం:

జీవితానికి పోషణ ఒక ప్రాథమిక అవసరం. కాబట్టి ఆహారం తీసుకోవడంలో సమతుల్యత పాటించాలి. సమతుల్యత అంటే అన్ని రకాల ఆహారాన్ని తగిన మోతాదులో తీసుకోవడం అన్నమాట .చాలామంది రకరకాల ఆహారం అంటే రంగురంగుల ఆహారం, మసాలాల ఆహారం అనుకుంటారు. మసాలాల్లో కాకుండా పోషణలో ఆ వైవిధ్యం చూపించాలి. వివిధ రకాల ఆహారం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయి. తృణ ధాన్యాలు, మిల్లెట్లు,పప్పు ధాన్యాలు పోషకాలకు ప్రధాన వనరులు. కాబట్టి వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లలు, మహిళలకు మంచి నాణ్యమైన మానీస కృతులు, క్యాల్షియంను అందించే పాలు ఇవ్వాలి. నూనెలు, గింజలు, క్యాలరీలు అధికంగా ఉండే ఆహారం ఇవ్వాలి.

6.కూరగాయలు పండ్లు:

ఎన్ని రకాల ఆహారం తీసుకున్న కూరగాయలు, పండ్ల ద్వారా పొందే పోషకాలు ఆరోగ్యం పై మంచి ప్రభావం చూపిస్తాయి. చూడటానికి సాధారణ ఆహారమే అయినా ఇది చాలా ఆరోగ్యం. రుచితో పాటు పోషక విలువలు వీటిలో పుష్కలంగా ఉంటాయి. ఫైటో న్యూట్రియనీట్స్, ఫైబర్స్ వంటి సూక్ష్మ పోషకాలు హృదయవ్యాధులు, కంటి శుక్లము, క్యాన్సర్ వంటి కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ఇవి సహాయపడతాయి. పండ్ల రసాలలో కూడా ఇవి పుష్కలంగా ఉంటాయి. ఈ రసాల కోసం తాజా పండ్లు ఉపయోగించాలి. వీలైనంతవరకు ఇతర కూరగాయలతో చేసిన కూరలు, చారు, పెరుగన్నం వంటివి తీసుకోవాలి. ఆకుకూరలు మెనూలో ఖచ్చితంగా ఉండాలి. వీటిలో క్రిములు ఉండే అవకాశం ఉంది. కాబట్టి పరిశుభ్రంగా కడిగి వండిన తర్వాత మాత్రమే పిల్లలకు ఇవ్వాలి.

7.మోతాదుకు మించని నూనెలు:

ఆహారం ఎంత అవసరమో అంతే స్థాయిలో నూనె కూడా అవసరం. అయితే దానికి ఒక మోతాదు పాటించాలి. నూనెలు గాని వాటి స్థానంలో నెయ్యి, వెన్న, వనస్పతి మంచి పోషకాలను కలిగి ఉంటాయి. వీటిలో ఏదో ఒక దానిని ప్రత్యామ్నాయంగా వాడితే శ్రేయస్కరం. కొవ్వులు, నూనెలు అధిక శక్తి విలువలను కలిగి ఉండటమే కాదు. తిన్నామన్న సంతృప్తిని కలిగిస్తాయి .కాబట్టి అవి ఉన్న ఆహారం తీసుకోవాలి. ఇవి కరిగే విటమిన్ల పోషణను ప్రోత్సహిస్తాయి. ఎక్కువ క్యాలరీలు, కొవ్వులు, కొలెస్ట్రాల్ రక్తం లోని లిపిడ్లను పెంచుతాయి. కాబట్టి మోతాదు పాటించాలి. ఒకవేళ మోతాదును విస్మరించి అధిక కొవ్వులు తీసుకుంటే ఉబకాయము, గుండె జబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్ వంటి ప్రమాదాలు ఏర్పడవచ్చు.

8.మితంగా తినాలి:

గత రెండు మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా అధిక బరువు సమస్య వేధిస్తుంది. 30 నుంచి 50% ఉబకాయము పెను సమస్యగా మారుతున్నది. అధిక బరువు, ఉబకాయము వల్ల టైప్ టు మధుమేహము, కాలేయవ్యాధి, పిత్తాశయ సమస్యలు, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, కీల సంబంధిత రుగ్మతలు, హైపర్ టెన్షన్, హృదయ వ్యాధులు, క్యాన్సర్, మానసిక సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అసమతుల్యత ఆహారము వల్ల శరీరం సంకుచితంగా మారుతుంది. కాబట్టి ఆహారం మితంగా తీసుకోవాలి. పరిమితికి మించి ఆహారం తీసుకుంటే ఇలాంటి సమస్యలు వస్తాయి. మితంగా తింటూనే శారీరక శ్రమ చేయాలి. పని మధ్యలో తీసుకునే విరామాల్లో కొద్దిపాటి ఆహారం తీసుకోవాలి. తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు ఆహారం తీసుకుంటే మంచిది.

9.సురక్షిత ఆహారం:

మంచి ఆహారం తీసుకోవాలంటే పోషక విలువలున్నవివలను ఆహారం తీసుకోవడమే కాదు.. సురక్షితమైన ఆహారం తీసుకోవాలి. అంటే పరిశుభ్రత, నాణ్యత ఉన్నవి తీసుకోవాలి. సహజంగా దొరికే ఆహారములోనూ విషపూరితాలు ఉంటున్నాయి. పర్యావరణం కలుషితం ఎక్కువగా కారణం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా ప్రమాదం. సురక్షితం కాని ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధులు వస్తాయి .కాబట్టి ప్రతిపదార్థాన్ని పరిశుభ్రముగా తీసుకోవాలి. వాడకముందు పండ్లు, కూరగాయలను కడగాలి. క్రిముల నుంచి ఆహారాన్ని పరిరక్షించాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు

కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య

- కరాటే పోటీల్లో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో వివిధ విభాగాల్లో తమ ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. స్థానిక మౌంట్ ఫోర్ట్ హై స్కూల్లో ఆల్ భారత్ షోటో కాన్ కరాటే ఆర్గనైజేషన్ సంస్థ నిర్వహించిన కరాటే పోటీల్లో స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు చెందిన 14మంది విద్యార్థులు కరాటే మెడల్స్ ను పొందారు. కటా, స్పారింగ్, కరాటే బెల్ట్ టెస్ట్ పోటీల్లో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పాఠశాలకు చెందిన అభయ్ కృష్ణ, వర్షిత్, యక్షిత్, శ్రీ తన్వి, నిరూప, రిషాన్ జాదవ్, మనీష్, ఆధ్యా, ధన్విశ్రీ సాత్విక్, యశస్విని, కీర్తన శ్రియ, దీపక్, పునర్వి తదితరులు పలు రకాల కరాటే బెల్టులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ...తమ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, కరాటే మాస్టర్ ఎర్ర నరేష్, ఉపాధ్యాయులు శనివారం ప్రత్యేకంగా అభినందించారు.

ఈడీదాడులు కాదు బీజెపిదాడులు:పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి): తెలంగాణలో సుస్థిరమైన ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలపై కుట్ర చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. బీజెపిలో అభద్రతాభావం పెరిగిందన్నదానికి నిదర్శనమే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై జరుగుతున్న ఈడి దాడులు, దేశంలో బీజెపి పై వ్యతిరేకం వ్యక్తం అవుతున్న వేళ కాంగ్రెస్ నేతలను భయాందోళనకు గురి చేసేందుకే ఐటి, ఈడి, దాడులను బీజెపి నేతలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా క్షేత్రంలో పొంగులేటిని ఎదుర్కొనలేకనే బీజెపి బలమైన నాయకుల మీద దాడులు చేయిస్తున్నారు. దేశంలో అత్యంత అవినీతిపరులు బీజెపిలోనే ఉన్నారన్నారు. కాంగ్రెస్ నాయకులను భయపెట్టే కుట్ర మానసిక స్థైర్యాన్ని దెబ్బ కొట్టే ప్రయత్నం బీజెపి చేస్తుందని ఇటువంటి దాడులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. దీనికి కమలం పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆత్మీయ బంధువు మంత్రి పొంగులేటి శీనన్న పై ఎన్నిసార్లు దాడులు చేసినా ఆయనను గాని, ఆయన అనుచర గణాన్ని, ఆయన వెనకున్న ప్రజా సైన్యాన్ని భయపెట్టలేరని ఆయన హెచ్చరించారు.

జగన్ పై కేంద్ర మంత్రి బండి గరం గరం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 : తిరుమల డిక్లరేషన్‌పై మాట్లాడుతున్న ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు మక్కా, వాటికన్ నిబంధనలపై మాట్లాడే దమ్ముందా? అని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నిలదీశారు. బండ్లగూడ జాగీర్‌లో నేడు జరిగిన విద్యారణ్య భవన ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరి మత సాంప్రదాయానికి సంబంధించి వారికి ప్రత్యేక నిబంధనలు ఉంటాయన్నారు. హిందువులపై, తిరుమల డిక్లరేషన్‌పై మాట్లాడిన జగన్ మరింత అపవాదును మూటగట్టుకున్నారని విమర్శించారు. జగన్ డిక్లరేషన్ ఇస్తే తప్పేమిటని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో దళితులకు ఆలయ ప్రవేశం కల్పించలేదని, అదే ఇప్పుడు జగన్ ఫాలో అవుతున్నారని విమర్శించారు. హైడ్రా కూల్చుతున్న ఇళ్లన్నీ హిందువులవేనని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తలగోక్కుంటుందని విమర్శించారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ ఈ కారణంగా పేదలు రోడ్డున పడనీయవద్దని సూచించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతల కారణంగా పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పట్టడం ఖాయమన్నారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికలకు సిద్ధమా? అని సవాల్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మంచి విజయం సాధిస్తుందన్నారు.

పొంగులేటి శీనన్నపై ఈడి దాడులను ఖండించండి

- డ

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శిగా బొమ్మ ప్రవల్లిక

-రాజకీయంగా మహిళలను చైతన్య పరుస్తా... ప్రవల్లిక నేత

హైదరాబాద్ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ

ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ విభాగ ప్రధాన కార్యదర్శిగా బొమ్మ ప్రవల్లిక నేత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కమర్తపు మురళి, మాచర్ల రామచంద్రం, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు కందగట్ల స్వామి, గడ్డం జగన్నాథం, రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షులు బొల్ల శివశంకర్ ల చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బొమ్మ ప్రవల్లిక నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పద్మశాలి మహిళలను చైతన్యవంతం చేసి వారిని రాజకీయంగా తమ సత్తా చాటే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు, పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని విద్యాపరంగా ఉద్యోగ పరంగా మొదటి స్థానంలో ఉన్నారని, రాజకీయపరంగా కూడా మొదటి స్థానం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా ప్రతి ఒక్క రంగంలో తమ ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థానంలో గౌరవింపబడుతున్నారని ఆమె పేర్కొన్నారు రాజకీయపరంగా కూడా మహిళలను చైతన్యవంతులను చేసి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో పర్యటనలు చేపట్టి రాజకీయంగా మహిళలను అసెంబ్లీలలో పార్లమెంటులో ఎంపీ ఎమ్మెల్యేలుగా పోటీ చేయించే స్థితికి తీసుకొచ్చి పద్మశాలీ మహిళల విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చేందుకు అనునిత్యం కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లలో బీసీ పద్మశాలి మహిళలు పోటీచేసి గెలిపించేందుకు పద్మశాలి కుటుంబ సభ్యులంతా నిరం తరం కృషిచేసి పద్మశాలీల సత్తా నిరూపిద్దాం అని పద్మశాలి సమాజా నికి పిలుపునిచ్చారు. తనను నమ్మి పదవి అప్పగించిన పద్మశాలి పెద్దల కు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పద్మశాలీ మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెడతానని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి జిల్లా నరేందర్, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ నాయకురాలు బిళ్ళ దీపిక, మహిళా నేతలు చింతకింది అనురాధ, రోజా, శ్రీకాంత్, మాదాసు ప్రశాంత్, బొమ్మ అమరేందర్ పాల్గొన్నారు

పేదల జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

హైదరాబాద్, సెప్టెంబర్ 28 : సీఎం రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటూ పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆరోపించారు. గోల్నాక డివిజన్ మూసీ పరివాహక ప్రాంతం తులసీరాంనగర్ లంక ప్రాంతానికి వెళ్లి నివాసులతో మాట్లాడారు.

అంబర్‌పేట మూసీ పరివాహక ప్రాంతాల నివాసితులు తమ ఇండ్లను హైడ్రా కూల్చుతారని భయాందోళనకు గురి కావొద్దొని సూచించారు. బుల్డోజర్ కన్నా ముందే తానుంటానని భరోసా కల్పించారు. హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. నగరంలో హైడ్రా తమ ఇండ్లను కూల్చుతుందేమోనన్న భయంతో కొందరు గుండె పోటుకు గురై దవాఖానాల్లో చికిత్స పొందుతుండగా మరి కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు నిర్మించుకున్న ఇండ్లకు ప్రస్తుత మార్కెట్ విలువకు రెండింతలు చెల్లించడంతో పాటు వారితో సవివరంగా అధికారులు చర్చించి వారి ఆమోదం తర్వాతే ఇండ్ల జోలికి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఏ విధమైన కార్యాచరణ లేకుండా పేదల ఇండ్లకు మార్కింగ్ వేసి తొంతర పాటు నిర్ణయాలు ఎందుకు తీసుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు.

అత్యుత్తమ పర్యాటక గ్రామాల పోటీ-2024 విజేతలను ప్రకటించిన కేంద్ర పర్యాటక శాఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో ఇవాళ (2024 సెప్టెంబర్ 27) కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నిర్వహించిన అత్యుత్తమ పర్యాటక గ్రామాల పోటీ-2024 విజేతలను ప్రకటించింది.

భారతీయ ఆత్మకు ప్రతీకలైన గ్రామాల సందర్శనకు పర్యాటకులను ప్రోత్సహించే కృషిలో భాగంగా కేంద్ర పర్యాటక శాఖ 2023లో అత్యుత్తమ పర్యాటక గ్రామాల పోటీని ప్రారంభించింది. సామాజిక ఆధారిత విలువల పాటింపు సహా సాంస్కృతిక, ప్రకృతి సహజ సంపద పరిరక్షణలో స్థిరమైన నిబద్ధతగల గ్రామాలను గుర్తించి, ప్రోత్సహించడం ఈ పోటీ ధ్యేయం.

ఈ మేరకు 2023లో తొలిసారి నిర్వహించిన పోటీలో భాగంగా 795 గ్రామాలు దరఖాస్తులు పంపాయి.

అయితే, ఈ దఫా (2024)లో 30 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఏకంగా 991 గ్రామాలు ఇందులో పోటీపడటం విశేషం. వీటినుంచి మొత్తం 8 విభాగాలలో 36 గ్రామాలను అత్యుత్తమ పర్యాటక గ్రామాలుగా మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది.

దేశంలోని విమానాశ్రయాలు-రైల్వే స్టేషన్లలో ప్రభుత్వపరంగా పర్యాటక అభిప్రాయ సేకరణ వ్యవస్థకు త్వరలో శ్రీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : పర్యాటక ప్రగతి-వృద్ధిలో దేశ పౌరులను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు దేశంలోని అన్ని విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లలో పర్యాటక అభిప్రాయ సేకరణ వ్యవస్థను కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ త్వరలో ఏర్పాటు చేయనుంది. దేశంలో తాము సందర్శించిన వివిధ పర్యాటక ప్రదేశాలు, అక్కడి ఆకర్షణీయ అంశాల గురించి ఈ వ్యవస్థ ద్వారా పర్యాటకులు తమ అభిప్రాయాలను పంచుకుంటారు.

ఈ మేరకు విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లలోని పర్యాటక శాఖ సంబంధిత పాయింట్ల వద్ద ఏర్పాటు చేసే 'క్యూఆర్' కోడ్‌ను ప్రయాణికులు స్కాన్ చేయాల్సి ఉంటుంది. తద్వారా 30 సెకన్ల వ్యవధిలో తమ అభిప్రాయం తోపాటు ఆయా ప్రదేశాల్లో అనుభవాలను రేటింగ్ పూర్వకంగా వారు తెలియజేయవచ్చు.

ఈ ప్రక్రియ యావత్తూ ప్రత్యక్ష, గతిశీల స్వభావం కలది కాబట్టి, వివిధ భాగస్వాముల సహకారంతో మంత్రిత్వ శాఖ ఆయా సమస్యలను చురుగ్గా పరిష్కరించే వీలుంటుంది.

ఈ విధంగా సేకరించే గణాంకాలు పర్యాటకుల అభిప్రాయాల నిధిగా ఉపయోగపడగలదు.

కేంద్ర పర్యాటక శాఖ అందజేసే 'క్యుఆర్' కోడ్‌ను ఆ శాఖతో సమన్వయం ద్వారా పౌర విమానయాన, రైల్వే మంత్రిత్వ శాఖలు దేశవ్యాప్తంగా విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తాయి. కాలక్రమంలో పర్యాటక విధానం-వ్యూహాల రూపకల్పనకు అవసరమైన నిశిత దృష్టితోపాటు సమాచారానికి ఇది విశ్వసనీయ వనరుగా మారుతుంది.

భారత్, ఉజ్బెకిస్తాన్‌ల ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం.. తాష్కెంట్‌లో సంతకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : భారత్, ఉజ్బెకిస్తాన్ ప్రభుత్వాలు ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాన్ని ఈ రోజు తాష్కెంట్ లో కుదుర్చుకొన్నాయి. ఒప్పంద పత్రాలపై భారత ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్, ఉజ్బెకిస్తాన్ ఉప ప్రధాని శ్రీ ఖోర్జయెవ్ జంషీద్ అబ్దుఖకిమోవిచ్ లు సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం అంతర్జాతీయంగా తలెత్తిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఉజ్బెకిస్తాన్ లోని భారతీయ ఇన్వెస్టర్ లకు, భారతదేశం లోని ఉజ్బెకిస్తాన్ ఇన్వెస్టర్ లకు వారి హక్కుల పరిరక్షణ విషయంలో తగిన హామీనిస్తుంది. ఈ ఒప్పందం మధ్యవర్తిత్వం పద్ధతిలో వివాదాల పరిష్కారానికి ఒక స్వతంత్ర వేదికను అందిస్తూ, ఇన్వెస్టర్ లకు కనీస ప్రమాణాలతో కూడిన గౌరవం ఇవ్వడంతో పాటు, ఎంతమాత్రం వివక్షకు తావివ్వకుండా వారిలో ఆత్మవిశ్వాస స్థాయిని ప్రోత్సహించనుంది. పెట్టుబడులకు రక్షణ కల్పిస్తుంది. పారదర్శకత్వానికీ చోటును కల్పిస్తుంది. నష్టాలు వచ్చినప్పుడు వాటి బదలాయింపులకు, పరిహారానికి అవకాశాన్ని కూడా ఇస్తుంది. ఈ తరహాలో ఇన్వెస్టరుకు, పెట్టుబడికి రక్షణను కల్పిస్తూనే ప్రభుత్వానికి ఉండే క్రమబద్ధీకరణ సంబంధిత హక్కును నిలబెడుతూ విధాన పరంగా అవసరపడే చర్యలను తీసుకోవడానికి సైతం అవకాశాలను కల్పించి సమతుల్యతను పాటించారు.

ఈ ఒప్పందం ఆర్థిక సహకారాన్ని పెంపొందింపచేసుకొనే దిశలో ప్రతికూల వాతావరణాన్ని సైతం తట్టుకొని నిలబడగలిగేలా మరింత పటిష్ట స్థితిని కల్పించుకోవాలన్న ఉభయ దేశాల నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ద్వైపాక్షిక పెట్టుబడులు అధికం అవుతూ, ఇరు దేశాల వ్యాపార సంస్థలకు, ఆర్థిక వ్యవస్థలకు లాభాన్ని చేకూర్చేమార్గాన్ని సుగమం చేస్తుందని కూడా భావిస్తున్నారు.

తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి పాపం మాజీ సీఎం జగన్‌దే : ఏపీ మంత్రి

తిరుపతి, సెప్టెంబర్ 28 : తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించిన పాపం వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని, ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. సత్యసాయి జిల్లా ధర్మవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడే తన బంధువులైన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను టీటీడీ చైర్మన్లుగా, తనకు అనుకూలమైన అధికారి ధర్మారెడ్డిని ఈవోగా నియమించారని మండిపడ్డారు.శ్రీవారి లడ్డూ ప్రసాదం లో వినియోగించిన నెయ్యి విషయంలో జగన్ అన్నీ అబద్ధాలు చెబుతున్నారని సత్యకుమార్ విమర్శించారు. దాంతో ప్రపంచవ్యాప్తంగా వెంకటేశ్వర స్వామి భక్తులు ఆందోళనకు గురయ్యారన్నారు. నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతానని, బయట ఇతర మతాలను గౌరవిస్తానని చెప్పిన జగన్ డిక్లరేషన్ సంతకం చేసే ధైర్యం లేకనే తిరుమలకు వెళ్లలేదని ఎద్దేవా చేశారు. తిరుమలకు వెళ్లకుండా ప్రెస్ మీట్ పెట్టి బీజేపీ నాయకులను విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అక్రమ సంబంధం పెట్టుకుని ప్రియుడితో కలిసి భర్తను హతమార్చడానికి ప్రయత్నించిన భార్య

- భర్తను దారుణంగా కొట్టిన భార్య,ప్రియుడు

ఖమ్మం, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీ నందు భర్తను భార్య,ప్రియుడితో కలిసి దారుణంగా దాడీ చేసి హత మార్చేందుకు ప్రయత్నించారు. కొనిజర్ల మండలం దళితవాడకు చెందిన కాశిమల్ల వెంకటేశ్వర్లు 2012 లో ముప్పు మణిమంజిరితో వివాహం జరిగింది. గత కొంత కాలంగా తన బావ హనుమకొండ చంద్ర మౌళి అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. భర్తతో తరుచు గొడవ పెట్టుకొని తన అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్న భర్త కాశిమల్ల వెంకటేశ్వర్లను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 28శనివారం నాడు మధ్యాహ్నం సుమారు 4గంటల సమయంలో తన భర్త వెంకటేశ్వర్లను ప్రియుడితో కలిసి హతమార్చేందుకు గొడ్డలితో తలమీద తీవ్రంగా దాడి చేసింది. ఈ దాడిలో గాయాల పాలైన అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు-ఎమ్మెల్యే గండ్ర

వరంగల్, సెప్టెంబర్ 28 : రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు హెచ్చరించారు. జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అనంతరం రోగులకు అందిస్తున్న వైద్యశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఇంచార్జీ సూపరింటెండెంట్ డా.శ్రీకాంత్ ఆసుపత్రిలో అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు విభాగాలకు స్వయంగా వెళ్లి రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో బాధపడుతున్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, చికిత్స అందజేయాలని వైద్యులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు.

క్షణికావేశంలో కేసుల పాలు కావొద్దు..

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 28: క్షణికావేశంలో కేసుల పాలు కావొద్దని జిల్లా న్యాయమూర్తి దాచ్చర్ హేమంత్ కుమార్ ప్రజలకు హిత బోధ చేశారు. పెద్దపల్లి సీనియర్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ శ్రీనీఏ అదాలత్ లో ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి మాట్లాడారు.

కక్షిదారులు రాజీ కుదుర్చుకుంటే రాజమార్గం ఏర్పడుతుందని, కేసులు సత్వరమే పరిష్కారమవుతాయని అభిప్రాయపడ్డారు. పంతాలకు పోకుండా రాజీ మార్గాన్నే ఎంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

మూటలో మహిళ శవం..

ఓ మహిళ మృతదేహం మూటలో కట్టి రోడ్డుపై పడేసిన ఘటన రంగారెడ్డి జిల్లాలో కలకలం రేపుతోంది. తెల్లవారు జామున బయటకు వచ్చిన స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కాలనీలో ఒక మూట కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీకి చేరుకున్నారు.మూట ఉండటం చూసి క్లూటీంను రప్పించారు. మూటను తీసి చూడగా పోలీసులు షాక్ కు గురయ్యారు. మూటలో ఓ మహిళ మృతదేహం ఉండటం, మహిళ ముక్కు, చెవులు కోసేసి బంగారు ఆభరణాలు చోరీ చేశారని గుర్తించారు. కమ్మలను తీసుకునేందుకు చెవులు కత్తిరించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఎక్కడో హత్య చేసి, మూటలో కట్టి అర్ధరాత్రి కాలనీలో పడేసి వెళ్లిన ఆనవాళ్ళు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులతో పాటు క్లూస్ టీమ్ ఆధారాలు కోసం ప్రయత్నిస్తున్నారు.

మూటలో మహిళ మృతదేహం కనిపించడంతో శ్రీనివాస కాలనీలో భయాందోళన చెందుతున్నారు. మరోవైపు నల్లగొండ జిల్లా డిండి మండలం చెరుకుపల్లి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కాళ్ళు, చేతులు కట్టి పడేసి బండరాయితో మోది చంపిన ఆనవాళ్లు ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ల్యాండు, అట్రాసిటీ కేసులపై ఎస్సీ ఎస్టీ కమిషన్ సమీక్ష

మెదక్, సెప్టెంబర్ 28 : కలెక్టరేట్లో ల్యాండు, అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం నేడు నిర్వహించారు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ ,శంకర్ లు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల చట్టాలపై అవగాహన కల్పించాలని, ఎస్సీ,ఎస్టీ ల పెండింగ్ కేసుల పరిష్కరించాలని ,ఎస్సీ, ఎస్టీ లపై దాడులు అరికకట్టాలని కోరారు.

ప్రతి నెలలో పౌర హక్కుల దినోత్సవం జరుపాలని, మెదక్ పట్టణం లో ఎస్సీ, ఎస్టీ దుకాణ సముదాయాలపై దృష్టి సారించాలన్నారు. మెదక్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి పున:ప్రతిష్టించాలన్నారు. అంబేద్కర్ విగ్రహాల దాడులను సహించేది లేదన్నారు. గౌతోజీగుడ లో జరిగిన సంఘటనలో నిందితులను అరెస్టు చేయాలని, అక్కడ సహపంక్తి భోజనం ఏర్పాటు చేయాలన్నారు.

ఎస్సీ ఎస్టీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగ తరఫున విశేష కృషి చేస్తున్నట్లు చెప్పారు.. దీని కోసం సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి తద్వారా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఈ సమావేశం లో ప్రజలనుంచి వినతులు, దళిత సంఘాల సభ్యులు పలు అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అన్ని సమస్యలను వారం లో పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఎస్సీ అభివృద్ధి అధికారి, జిల్లా అదికారులు, ఆర్డీవోలు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు,పాల్గొన్నారు.

మోండా మార్కెట్ బాధితులకు అండగా నిలిచిన మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్, సెప్టెంబర్ 28 :ఎవరికి ఏ కష్టమొచ్చినా నేనున్నాను అంటూ అండగా నిలిచే మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మోండా మార్కెట్‌లో షాపులు కూలి నష్టపోయిన 6 టైలరింగ్ కుటుంబాలను తలసాని ఆదుకున్నారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయానికి బాధిత కుటుంబాలను ఆహ్వానించి ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. 70 సంవత్సరాల నుండి టైలరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అనుకోని సంఘటనతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈ ఘటనలో షాపులలోని కుట్టు మిషన్లు, ఇతర సామాగ్రి కాకుండా నష్టపోయారు. విషయం తెలుసుకున్న వెంటనే అదేరోజు తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటనాస్థలికి చేరుకొని బాధితులను పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటానని, ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయానికి బాధిత కుటుంబాలను ఆహ్వానించి ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. 70 సంవత్సరాల నుండి టైలరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అనుకోని సంఘటనతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈ ఘటనలో షాపులలోని కుట్టు మిషన్‌లు, ఇతర సామాగ్రి కాకుండా రానున్న, దసరా, దీపావళి పండుగల సందర్భంగా స్టిచ్చింగ్ కోసం కస్టమర్లు ఇచ్చిన దుస్తులు కూడా మట్టి శిధిలాల్లో కలిసిపోయాయని తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సంఘటన జరిగిన రోజునే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడంతో రెవెన్యూ అధికారులు ప్రమాదస్థలికి చేరుకొని పంచనామా కూడా నిర్వహించారు. బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు లేఖ కూడా రాశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలసాని స్కై లాబ్ యాదవ్, నాగులు, రాములు, మహేందర్, మహేష్, జయరాజ్, మేరు సంఘం నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

పిల్లల ఆరోగ్యవంతమైన జీవితాలకు ఓ దివ్య ఔషధం. 'స్వర్ణబిందు ప్రశన'--డా॥ రామకృష్ణ ప్రభు..

హనుమకొండ సెప్టెంబర్ 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); శ్రీరామకృష్ణ సేవా సమితి మరియు శ్రీకృష్ణ క్రీడా ఆధ్యాత్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కేఎల్ఎన్ రెడ్డి కాలనీలో 16 సంవత్సరాల లోపు బాల-బాలికలకు 110 మందికి రెండవ విడత "స్వర్ణ బిందు ప్రాశన" చుక్కల మందు వితరణ జరిగింది.ఈ స్వర్ణ బిందు ప్రాశన ఔషధంలో, బంగారు రేణువులు తేనె, నెయ్యి మరియు మూలికలతో పాటుగా ఇతర మేధోశక్తిని, జ్ఞాపకశక్తిని పెంచే మేధో ద్రవ్యాల మిశ్రమంతో తయారు చేస్తారని, 'స్వర్ణ ప్రశన'ను సేవించిన పిల్లలకు రోగ నిరోధక శక్తి, శారీరక దారుఢ్యం, మేధస్సు, జీర్ణ క్రియ మరియు జీవ క్రియ మెరుగవుతాయని తద్వారా భావితరాలు ఆరోగ్యప్రదమైన జీవితానికి సవ్యమైన దారి అని డా? రామకృష్ణ గురూజీ తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపడం ముఖ్యంగా స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఏదాదిన్నర ప్రాయపు తన మనుమరాలు 'ఆయ సిరిధార'తో పాటుగా 110 మంది బాల-బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్వాహకులకు సహకరించడం ప్రశంసనీయమని, ప్రతినెలా పుష్యమి నక్షత్ర గడియల్లో ఈ ఔషధ పంపిణీ జరుగుతుందని, రాబోవు అక్టోబర్ నెలలో 25వ తేదీ శుక్రవారం సాయంత్రం 5:00 గంటలనుండి 6:00 గంటల వరకు టోకెన్స్ ఇవ్వబడతాయని, 6:00 నుండి 8:00 గంటల వరకు ఇదే మందిరంలో '3వ విడత' కూడా 16 సంవత్సరాల లోపు పిల్లలకు వారి వయసును బట్టి తగిన మోతాదులో 'స్వర్ణ బిందు ప్రాశన' చుక్కలు వేయడం జరుగుతుందని, ముందస్తుగానే లింక్ ద్వారా పిల్లల వివరాలు (పేరు, వయసు, ఫోన్ నంబరు) తెలియజేయాలని సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి బాధ్యులు కె. శ్రీనివాస స్వామి, కె.వి.రావు, కే. సూర్య, చిదర అంజనీ దేవి, లక్ష్మి రావు, బోయినపల్లి పార్వతి, వీణ మరియు శ్రీకృష్ణ క్రీడా ఆధ్యాత్మిక సేవా సంస్థ ప్రతినిధులు నూక యాదగిరి, మధుసూదన్, శ్రీవిద్య, తాటికొండ రాజ్ కుమార్, కార్యకర్తలు మట్టేపల్లి సుమన్, శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మి, పద్మావతి, రేఖ, జ్యోతి, నర్మద తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో రుద్రంగిలో జాబ్ మేళా
-హాజరైన 12 కంపెనీలు..

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి): యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో రెడ్డీస్ ఫంక్షన్ హాల్ మెగా జాబ్ మేళా శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన 12 ప్రైవేటు కంపెనీలు రాగా, 375 మంది యువత వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్ ను సందర్శించారు.

ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు? ఉద్యోగం చేసేది ఎక్కడ? చేసే పని ఏమిటి? వేతనాలు ఎంత ఇస్తారు? వసతి సౌకర్యం కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడాతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు ఈ తొమ్మిది నెలల్లో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఇప్పటికే జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని గుర్తు చేశారు. గతంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో మెగా జాబ్ మేళా నిర్వహించామని గుర్తు చేశారు. పట్టణ కేంద్రాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువత యువకులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతకు ఉద్యోగావ కాశాలు కల్పించే అంశంపై



పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటుగా ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు ఇప్పించేందుకు జాబ్ మేళాలు చేపడుతున్నదని పేర్కొన్నారు. యువత వివిధ అంశాల్లో ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉద్యోగాలు ఎక్కడ వచ్చినా వెళ్లాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ప్రతినెల ఆఖరి శనివారం జాబ్ మేళాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ ముందుకు పోతున్నామని రుద్రంగిలో పుట్టి పెరిగిన వాడిగా మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. మొన్నటి రోజున రుద్రంగిలో స్మశాన వాటిక నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారని, అలాగే గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 50 మందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఆయా కంపెనీలు 100 మందిని ఎంపిక చేశాయి.. వారిలో తుది పరీక్షల అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తా రని జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్ తెలిపారు.

ఇక్కడ జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ఆయా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో విషాదం..

పశ్చిమ బెంగాల్‌లో విషాదం..

ఆవును కాపాడబోయి నలుగురు మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : పశ్చిమ బెంగాల్ రాష్ట్రం జల్పాయిగురి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. తమ ఆవును కరెంట్ షాక్ నుంచి కాపాడే ప్రయత్నంలో ఒకే కుటుంబం లోని నలుగురు మరణించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వివరాల్లోకి వెళ్తే.. జాల్పాయిగురి జిల్లాలోని ఓ గ్రామంలో పరేష్ (60) కుటుంబం నివాసంలో ఉంటోంది. ఈ క్రమంలో శనివారం ఉదయం పరేష్ ఇంటి ముందు వాననీటిలో కరెంటు వైరు తెగిపడింది. ఆ వైరు ఆవు కాళ్లకు తగలడంతో పరేష్ కొడుకు గమనించి ఆవును రక్షించబోయాడు. కానీ అతనికి షాక్ తగిలింది. కొడుకును రక్షించుకునే ప్రయత్నంలో పరేష్, ఆయన భార్య దీపాలి (55) కూడా షాక్ గురై మరణించారు.

మరో దారుణమైన విషయం ఏమిటంటే ఈ ప్రమాదంలో దీపాలి ఎత్తుకుని ఉన్న ఆమె మనుమడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని నాలుగు మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

స్వచ్ఛతతో ఆరోగ్యం.. ఆహ్లాదం

ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి): స్వచ్ఛత పనులతో అందరికీ ఆరోగ్యం ఆనందం సిద్ధిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్, ఆగా ఖాన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అగాఖాన్ ఫౌండేషన్‌తో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ తీసి, స్వచ్ఛత హీ సేవపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ×ఏక్ పేడ్ మాకీ నామ్× నాటడం కార్యక్రమంలో భాగంగా ఆ స్కూల్ ఆవరణలో ప్రభుత్వ విప్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులకు స్వచ్ఛత ఈ సేవకు సంబంధించిన పెయింటింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సఫాయిమిత్ర సురక్ష క్యాంపు నిర్వహించారు. సఫాయి కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురు పారిశుధ్య కార్మికులను సన్మానించి, ప్రభుత్వ విప్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే సీజనల్గా వచ్చే రోగాలు దూరం అవుతాయని వివరించారు. మొక్కలు నాటి సంరక్షిస్తే ఆరోగ్యం.. పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచుతాయని పేర్కొన్నారు. ఇక్కడ ఎంపీడీవో నటరాజ్, ఫౌండేషన్ ప్రతినిధులు సెల్వరాజ్, రమణి, ఎస్ బీ ఎం ఐఈసీ కన్సల్టెంట్ సురేష్, ఎంఐఎస్ కన్సల్టెంట్ బి ప్రేమ్ కుమార్, డీవై ఈఈ ప్రేమ్, వైద్య, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులకు బాసటగా నిలుస్తా..

-ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే ప్రతి పైసా నిరుపేదల కోసం ఖర్చు చేస్తా...
-ప్రైవేటు ఉద్యోగుల కు హెల్త్ కార్డుల జారీకి కృషి చేస్తానని వెల్లడి×...
-పట్టబద్రుల సభ్యత్వ నమోదు అవగాహన సదస్సులో డాక్టర్ వి నరేందర్ రెడ్డి×..

కరీంనగర్, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి) పట్టభద్రులకు బాసటగా నిలవాలని సంకల్పంతో రానున్న కరీంనగర్ అదిలాబాద్

నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు .. శనివారం హన్మకొండ పట్టణంలో పలు ప్రైవేటు ,ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలోతో పాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పట్టభద్రుల ఓట్ల నమోదుపై అవగాహన కల్పించారు.. అనంతరం మీడియాతో మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యారంగంలో గత 34 సంవత్సరాల నుండి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తు తెలంగాణ విద్యారంగంలో అగ్రగామిగా నిలిచానని... ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు తన సంస్థలో వేలమంది ఉపాధ్యాయులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తున్నారని వెల్లడించారు.. ఆంధ్ర కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఐఐటి, నీట్ లో అద్భుత ఫలితాలు సాధించారని గుర్తు చేశారు.. కొన్ని లక్షల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా డాక్టర్లుగా భావి భారత పౌరులుగా తన సంస్థ తీర్చిదిద్దని అన్నారు... తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులు డాక్టర్లు ప్రైవేటు మరియు ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని వారి సమస్యలకు విద్యావంతుడైన తనను రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలపై నిరంతరం చిత్తశుద్ధి తో పోరాడుతానని వెల్లడించారు.. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకర చాలా ఇబ్బందుల్లో ఉన్నారని ,ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ప్రధాన సమస్య అయిన హెల్త్ కార్డుల జారీ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నమన్యను పరిష్కరిస్తానని వెల్లడించారు.. విద్యారంగంలో తెలంగాణ పురుగు రాష్ట్రాల కంటే వెనుకబడి ఉందని నూతన విద్యా విధానం తీసుకురావాలని దానికోసం కృషి చేస్తానని వెల్లడించారు.. ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే ప్రతి పైసలు నపేద విద్యార్థులు నిరుద్యోగుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారి కోసమే వెచ్చిస్తానని వెల్లడించారు.. ప్రతి మండలంలో లైబ్రరీలు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయించి నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తానని వెల్లడించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చొరవుతో 11 సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ ఆదర్శ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలతో పాటు చాలా పాఠశాల ల్లో ఎంఈఓ డిఈఓ లను నియమించాలని గుర్తు చేశారు

వికసిత్ భారత్ లక్ష్య సాధన, సామర్థ్యాల సంపూర్ణ సాకారం కోసం సైన్యం, పరిశోధకుల మధ్య సహకారం తప్పనిసరి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 : రక్షణ రంగంలో అత్యాధునిక, సృజనాత్మక పరిష్కారాలకు ఊతమిచ్చే లక్ష్యంతో, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ-'మెయిటి', మిలిటరీ కాలేజ్ ఆఫ్ టెలీకామ్ ఇంజినీరింగ్ -'ఎంసిటిఇ' ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఖరారయింది. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా - 'మెయిటి' పరిశోధన, అభివృద్ధి విభాగాలు స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన వివిధ ఉత్పత్తులను 'ఎంసిటిఇ'కి అందించాయి.

'మెయిటి' మాజీ సహాయమంత్రి, సైన్యాధ్యక్షుడి మధ్య 2023 సమావేశంలో చర్చించిన అంశాల అమలు నిమిత్తం, మంత్రిత్వశాఖ కార్యదర్శి, పరిశోధన, అభివృద్ధి విభాగాల అధిపతులు కళాశాల సందర్శన చేపట్టి, కృత్రిమ మేధ , క్వాంటమ్, చిప్ డిజైన్, 5జి, వ్యూహాత్మక ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ తదితర కీలక రంగాల్లో ఉమ్మడి పరిశోధన అభివృద్ధి కార్యకలాపాలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. పెరుగుతున్న భారత సైన్యం అవసరాలు, కొత్త సవాళ్ళ పరిష్కారాలలో నూతన సాంకేతికత నహకరిస్తుంది. అత్యాధునిక సాంకేతికతల కోసం 'మెయిటి' చేపట్టే పరిశోధనల్లో 'ఎంసిటిఇ' భాగస్వామి అవుతుంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఎదుగుదలకు అనువైన వాతావరణాన్ని కల్పించి, ఆలోచనలు, సాంకేతికతల మార్పిడిని భాగస్వామ్యం ప్రోత్సహిస్తుంది.

స్వదేశీ పరిజ్ఞానంతో సాయుధ దళాల బలోపేతం కీలకమనీ, మిలిటరీ కాలేజ్ ఆఫ్ టెలీకామ్ ఇంజినీరింగ్ లో 'సీడాక్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్' ఏర్పాటు ప్రస్తావన ప్రశంసనీయమనీ, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణన్ పేర్కొన్నారు.

మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి): మహిళా శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిడ్స్ కాన్వెంట్ పాఠశాలలో వేములవాడలో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ రమ్య, కరస్పాండెంట్ నరాల దేవేందర్, పాఠశాల ప్రిన్సిపల్ ధరక్షన్ వసూపియా, టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది. విద్యార్థులకు ఫోక్సో చట్టం పైన, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు మరియు మైనర్ డ్రైవింగ్ చైల్డ్ రిలేటెడ్ ఇష్యూస్, షీ టీం నెంబర్ అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మీద పిల్లలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది

భగత్ సింగ్ త్యాగం స్మరణీయం-విక్కుర్తి లక్ష్మీనారాయణ

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28 : (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన యువకిశోరం ,భారతమాత స్వేచ్ఛ కోసం ఉరికంబాన్ని ఆనందంగా ముద్దాడిన వీరతేజం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భారతీయుల గుండెల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన సింహనినాదం , "నన్ను చంపగలరు కానీ నా ఆలోచనలను చంపలేరు "అంటూ ఆంగ్లేయుల గుండెల్లో భయాన్ని పుట్టించిన విప్లవ కెరటం షహీద్ భగత్ సింగ్ 117వ, జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించనైది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "విప్లవం అంటే త్యాగం .త్యాగానికి కూడా పరిధి ఉంటుంది కానీ భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం 14 ఏళ్ల వయస్సులోనే జైలు జీవితం గడపాడని, విప్లవ వీరుడుగా 24 సంవత్సరాల యవ్వన ప్రాయంలోనే అమరుడయ్యాడని, తెల్ల దొరల గుండెల్లో సింహస్వప్నం గా నిలిచాడని, అతని కుటుంబ సభ్యులు కూడా స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, సైన్యంలో పనిచేయడం వలన చిన్నతనం నుండే దేశభక్తి భావాలను భగత్ సింగ్ అలవర్చుకున్నాడని, అతని మూడేళ్ల వయస్సులో తన తండ్రితో కలిసి బయటకు వెళ్లిన భగత్ సింగ్ పొలంలో ఆడుకుంటూ చిన్నచిన్న మొక్కలను పొలంలో నాటుతున్నా డని అది గమనించిన తండ్రి ఏం చేస్తున్నావ్ అని భగత్ సింగ్ ను అడుగగా తుపాకులు నాటుతున్నానని అనిన భగత్ సింగ్ సమాధానికి తండ్రి అతడిలో విప్లవ భావాలు నాటుకపోయాయని ఆనాడే గ్రహించాడని, మహాత్మా గాంధీ చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమానికి సింగ్ ప్రభావితుడయ్యాడని, ఆ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ సింగ్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు మరియు బ్రిటిష్ దిగుమతి దుస్తులను తగలబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడని, ఉత్తరప్రదేశ్ లోని చౌరీ చౌర గ్రామస్తులు పోలీసులను హింసాత్మకంగా హతమార్చిన నేపథ్యంలో ఉద్యమాన్ని గాంధీ ఉపసంహరించుకోవడం భగత్ సింగ్ కు నచ్చలేదని ,గాంధీ అహింసా వాదంపై అసంతృప్తి చెందిన సింగ్ యువ విప్లవోద్యమంలో చేరి తెల్ల దొరలకు వ్యతిరేకంగా హింసాత్మక ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశాడని, బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్ లాంటి విప్లవకారులను అణచివేయడానికి వ్యూహం పన్నిందని, ఒక చట్టాన్ని తీసుకురావడం ద్వారా విప్లవకాలను అణిచి వేసేందుకు ప్రత్యేక శాసనం కింద చట్టాన్ని ఆమోదించాలని భావించిందని ,అయితే సమావేశాల సమయంలో భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ బాంబు విసిరాడని అయితే బాంబు పేలుడు కారణంగా ఏ ఒక్కరు మరణించడం గాని గాయపడడం గాని జరగలేదని, అనంతరం తాము ఉద్దేశపూర్వకంగానే ఈ పేలుడుకు వ్యూహం పన్నామని భగత్ సింగ్ మరో విప్లవకారుడు దత్ అంగీకరించారని,వీరిని బ్రిటిష్ ప్రభుత్వం జీవితకాల దేశ బహిష్కరణ చేసిందని, పోలీస్ అధికారిని కాల్చి చంపడం ,అసెంబ్లీలో బాంబు పేల్చడం ఈ రెండు సంఘటనలపై పూర్తి విచారణ జరిపి 1931 మార్చి 23 న, భగత్ సింగ్ ని అతని అనుచరులను బ్రిటిష్ వారు లాహోర్ లో ఉరితీశారని,ఉరి తీసే సమయంలో జైలు లోపల నుంచి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భగత్ సింగ్ నినదించాడని, నేటికీ భగత్ సింగ్ త్యాగం స్మరణీయం "అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గేటి లక్ష్మీనారాయ ణ,నావనపెల్లి కళావతి ,లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 :పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ యాంకర్ సుమ కనకాల తెలిపారు. గచ్చిబౌలిలో వీ నోరిష్ యువర్‌హెల్త్ క్లౌడ్ కిచెన్ దేశీన్యూట్రి ద్వారా న్యూగట్ సహకారంతో అత్యాధునిక క్లినికల్ న్యూట్రిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ బంధువులు, స్నేహితులు ఉంటారని, కానీ చివర వరకు మనతో ఉండేది మన శరీరం మాత్రమేనన్నారు. ఈ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. శరీరానికి ఇస్తున్న ఫుడ్ ఆరోగ్యంగా ఉండాలన్నారు. మనలో చాలా మంది ఇన్వెస్ట్మెంట్స్ చేస్తూ ఉంటారని, ముఖ్యంగా మన శరీరంపై చేయాల్సిన ఇన్వెస్ట్మెంట్ పై మర్చిపోతుంటారన్నారు. ఆరోగ్యానికి సంబంధించి నిపుణుల సలహాలు అవసరమన్నారు. ఒకప్పుడు అమ్మమ్మలు, నానమ్మలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసే వారన్నారు. ఇప్పుడు అది లేదన్నారు. ఈ కాలంలో అందరూ మిల్లెట్స్ వైపు అడుగులు వేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీ నోరిష్ యువర్ హెల్త్ వ్యవస్థాపకురాలు, చైల్డ్, డయాబెటిక్ న్యూట్రిషనిస్ట్ సుస్మా జట్టీ మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం వైపు అడుగులు వేస్తున్నారన్నారు. మిల్లెట్స్ తో ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. ఆరోగ్యాన్ని మెరుగుపర్చడమే లక్ష్యమన్నారు. దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ఇష్టపడే వ్యక్తులకు తగిన పోషకాహార ప్రణాళికలు, మార్గదర్శకాలను అందించనున్నామని చెప్పారు.

ఆర్టీసీ బస్సులో ప్రసవం

-మహిళా ప్రయాణీకులే మంత్రసానులు
-పండంటి ఆడబిడ్డకు జననం
-కోదాడ వెళ్లన్న బస్సులో ఘటన

సూర్యాపేట సూర్యాపేట నుండి కోదాడ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవించింది. కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ అలివేలు పురిటి నొప్పులతో బాధపడుతున్నంగా ఆర్టీసీ డ్రైవరు స్పందించి బస్సును పక్కకు ఆపివేశాడు.

తోటి మహిళా ప్రయాణికులే మంత్రసానులై ఆమెకు పురుడు పోశారు.. ఆమె పండంటి ఆడబిడ్డకి జన్మనిచ్చింది.

వెంటనే సిబ్బంది 108కు కాల్ చేసి ఆమెను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినారు. ఇప్పుడు తల్లి బిడ్డ ఆరోగ్యం క్షేమంగా ఉన్నారు. పురుడు పోసిన మహిళలను, డ్రైవర్, కండక్టర్లను తొటి ప్రయాణీకులు అభినందించారు.

వండర్‌లా హైదరాబాద్ వద్ద భావితరపు థ్రిల్స్‌ను ఆవిష్కరించిన సుప్రసిద్ధ నటుడు నాగ చైతన్య : రెండు కొత్త రైడ్‌లు, హైపర్‌వర్స్ మరియు జి-ఫాల్

హైదరాబాద్, సెప్టెంబర్ 28 భారతదేశంలోని అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్లలో ఒకటైన వండర్‌లా హాలిడేస్ లిమిటెడ్, ఈరోజు వండర్‌లా హైదరాబాద్‌లో రెండు ఉత్సాహపూరితమైన కొత్త ఆకర్షణలు -హైపర్‌వర్స్ మరియు జి -ఫాల్ ను ఆవిష్కరించింది. ఇది అత్యాధునిక సాంకేతికతను హృదయాన్ని కదిలించే సాహసంతో మిళితం చేస్తుంది. ఈ రైడ్‌లను సెప్టెంబర్ 27న ప్రముఖ సినీ నటుడు నాగ చైతన్య, శ్రీ అరుణ్ కె చిట్టిలపిల్లి (మేనేజింగ్ డైరెక్టర్), శ్రీ ధీరన్ చౌదరి (సిఓఓ), మరియు శ్రీ మధు సూధన్ గుత్తా (పార్క్ హెడ్, వండర్‌లా హైదరాబాద్)తో కలిసి ప్రారంభించారు. ఈ హై-టెక్, అడ్రినలిన్-పంపింగ్ అనుభవాలు ఊహ యొక్క సరిహద్దులను మరింత విస్తృతం చేస్తాయి, సాటిలేని వినోదాన్ని అందించడానికి మరియు సందర్శకుల అనుభవాన్ని పెంచడానికి వండర్‌లా యొక్క నిబద్ధతను బలపరుస్తాయి. జి-ఫాల్, ఒక ఎత్తైన ఫ్రీ-ఫాల్ రైడ్, 40 మీటర్ల ఎత్తులో ఉంటుంది. వృత్తాకార గుండ్రంగా చుట్టూ కూర్చున్న 12 మంది రైడర్‌లతో, ఇది ఉద్విగ్నమైన రీతిలో , అధిక-థ్రిల్ పంచుతూ పడిపోతున్నట్లుగా వుండి , ఇది అడ్రినలిన్ ప్రేమికులకు తప్పనిసరిగా పొందాలనే అనుభూతిని అందిస్తుంది. హైపర్‌వర్స్, అత్యాధునిక మెటావర్స్ 3డి థియేటర్ అనుభవాన్ని అందిస్తుంది, లీనమయ్యే రీతిలో 5 నిమిషాల వీక్షణ కోసం సెషన్‌కు 30 మందికి పైగా వ్యక్తులకు వీక్షణ వసతి కల్పిస్తుంది. 8కె హై-రిజల్యూషన్ డిస్ప్లే, 360ళీ సరౌండ్ సౌండ్ మరియు 270ళీ లైట్ మరియు షాడో డిజైన్‌ను కలిగి ఉంటుంది , ఇది అద్భుతమైన 3డి విజువల్స్‌తో ఉత్కంఠభరితమైన రీతిలో ఎగిరే దృశ్యాలలోకి అతిథులను తీసుకుని వెళ్తుంది. ఈ ఉత్కంఠభరితమైన, పూర్తిగా లీనమయ్యే మెటావర్స్ జర్నీ ఫ్యూచరిస్టిక్ వండర్‌లా హాలిడేస్ ను పునర్నిర్వచిస్తుందని భావన. ఈ నూతన రైడ్ కోసం ఇటీవలనే తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో కొత్త రైడ్, జి -ఫాల్ కోసం ముందుగా నామకరణ పోటీని నిర్వహించింది. ఇది అనేక సృజనాత్మక సూచనలను ఆకర్షించినప్పటికీ "జి -ఫాల్" ఎక్కువ మంది ఎంపిక చేసిన పేరుగా నిలిచింది. ఈ సందర్భంగా వండర్‌లా హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె. చిట్టిలపిల్లి మాట్లాడుతూ , ''వండర్‌లా వద్ద , మేము వినోదవంతంగా ఉత్తేజకరమైన మరియు విప్లవాత్మకమైన అనుభవాలను సృష్టించడం అనే వినోదం యొక్క సరిహద్దులను అధిగమించటానికి అంకితభావంతో ఉన్నాము. కొత్త రైడ్, హైపర్‌వర్స్, లీనమయ్యే సాంకేతికత యొక్క భవిష్యత్తుకు ఒక సాహసోపేతమైన ముందడుగును సూచిస్తుంది,

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com